Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231
# యువతరం
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక


తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల జాగీరు..
నీ అయ్యా జాగీరు కాదు: పొన్నం

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 306 పేజిలు : 08, వెల రూ. 4 రూ/ బుధవారం 03- 06 - 2026
PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy,

## ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా
# నిలబెట్టాలన్నదే నా కల
### 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాం

- రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం





- 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నదే లక్ష్యమని వెల్లడి

హైదరాబాద్: ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, మిగతా 2 లో



## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే
### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు

అమరావతి: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, మిగతా 2 లో

## హైదరాబాద్‌లో సభ.. జనసేనకు హైకోర్టులో చుక్కెదురు!



హౌస్ మోషన్ పిటిషన్‌ను తిరస్కరించిన న్యాయస్థానం

సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించనున్న పవన్ కల్యాణ్

హైదరాబాద్‌లో సభను తీవ్రంగా వ్యతిరేకించిన పార్టీలు



## ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత
- అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- డిమాండ్లను నెరవేర్చకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై మిగతా 2 లో

## దేశంలోనే 32,000 టన్నుల పసిడి..
### ఇళ్లలోని బంగారం రీసైకిల్ చేద్దాం: ప్రధాని మోదీ పిలుపు



ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని రీసైకిల్ చేయాలని ప్రధాని మోదీ పిలుపు

బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం

ఒక శాతం బంగారం రీసైకిల్ చేసినా దిగుమతులు 30% తగ్గుతాయని నిపుణుల అంచనా

# విద్రోహ శక్తుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం
### తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం 'కేసీఆర్ దళం' ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా నిలుస్తుంది

'అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు జూన్ 2

కేసీఆర్ నాయకత్వంలోనే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి నాంది పడింది

ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్: జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు మిగతా 2 లో




## 'ఎస్ఐఆర్'ను సీరియస్ గా తీసుకోవాలి..
# గొడ్డలి పార్టీతో జాగ్రత్త

- ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం
- చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలంటూ ప్రత్యర్థి పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు
- ఎస్ఐఆర్ ప్రక్రియలో మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సమన్వయం ముఖ్యం అని సూచన

అమరావతి: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తులో నష్టపోతామని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు గట్టిగా దిశానిర్దేశం చేశారు. మిగతా 2 లో

# విద్రోహ శక్తుల నుండి
## మన తెలంగాణను కాపాడుకుందాం
### జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అద్భుతమైన రోజు అన్న కేటీఆర్

తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమనే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేసిందని వ్యాఖ్య

తెలంగాణ అస్తిత్వానికి రక్షణ కవచంలా నిలబడిందన్న కేటీఆర్




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు మిగతా 2 లో

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!: కేంద్రం కీలక అడ్వైజరీ

అంతర్జాతీయ ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు




ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో అప్రమత్తత

ఈ వైరస్‌కు టీకాలు లేకపోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన



## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

- తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విజ్ఞప్తి
- 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలన్నది పాత డిమాండ్ అని వెల్లడి
- ప్రస్తుతం తిరుపతి జిల్లా నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటంతో సమస్యలు

## తెలంగాణలో పోటీ చేస్తాం..
# నేనే తిరుగుతా
### తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..

- తెలంగాణ ప్రజలే అండగా నిలిచారు..
- మీ ఇష్టానికి మాట్లాడితే నేను భయపడాలా? : పవన్
- నాకు అధికారంపై ప్రేమ లేదు..
- బెదిరింపులకు లొంగే వాడిని కాదు..
- నిరూపణ అయితే స్వాధీనం చేసుకోండి..



హైదరాబాద్: "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. మిగతా 2 లో

## "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి".. ధర్నాకు అనుమతి నిరాకరణపై
# మమతా బెనర్జీ ఫైర్!

కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ

ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు

అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత



పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమత బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు. మిగతా 2 లో

యువతరం న్యూస్ The Voice of youth



# మహిళలు, బాలల భద్రతే ధ్యేయం

దిమ్మగుడి, గంజిగుంటపల్లి గ్రామాల్లో పోలీసుల అవగాహన సదస్సులు.!!



పెద్దవడుగూరు, జూన్ 2 యువతరం న్యూస్ : మహిళలు, బాలల భద్రతే ధ్యేయంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని దిమ్మగుడి, గంజిగుంటపల్లి గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న వేధింపుల నివారణకు, వారి రక్షణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. మహిళలు ఆపదలో ఉన్నప్పుడు తక్షణ సహాయం పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న 'శక్తి యాప్', 'స్త్రీ రక్ష పోర్టల్' పనితీరును, వాటిని మొబైల్‌లో ఎలా ఉపయోగించాలో గ్రామస్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రజలు వెంటనే 'డైల్ 100' లేదా '112' నంబర్లకు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని కోరారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా ఇలాంటివి జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే '1098' టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. అలాగే, యువత గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే '1930' నంబర్‌కు ఫిర్యాదు చేసి తమ సొమ్మును కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నేడు సూపర్ ప్లాప్ గా మారాయి



కర్నూల్ ప్రతినిధి జూన్ 02 యువతరం న్యూస్ : వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్వీ మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నేడు సూపర్ ఫ్లాప్‌గా మారాయని తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల ముందు మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు మరియు పేద ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజల సంక్షేమం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఎన్నికల ముందు చెప్పిన మాటలను వెంటనే నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తగిన సమయంలో గుణపాఠం చెబుతారని ఎస్వీ మోహన్ రెడ్డి హెచ్చరించారు. వైఎస్ఆర్సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## సమ్మర్ క్యాంప్ ఫుట్బాల్ కప్

విజేత మెస్సి జట్టు.



కర్నూలు ప్రతినిధి జూన్ 2 యువతరం న్యూస్ : స్థానిక బికాం గ్రౌండ్స్ లో మే ఒకటి నుంచి జూన్ ఒకటి వరకు జరిగిన ఫుట్బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగిసిశీది. ఈ సందర్భంగా నిర్వహించిన టోర్నమెంట్ విజేతగా మెస్సి జట్టు నిలబడింది. ఫైనల్స్ యందు మెస్సి జట్టు రోనాలడో జట్టుపై 2-0 స్కోర్ తో జట్టుపై విజయం సాధించింది. ముఖ్య అతిథిగా డిఎస్డివో భూపతి పాల్గొని క్యాంపులో పాల్గొన్న ప్రతి బాల బాలికలను అభినందించారు భవిష్యత్తులో మెరుగైన స్థాయిలో ఉండాలని వారు కోరారు క్యాంప్ ఇన్చార్జిలు విజయ్, హర్షలను వారు అభినందించారు. ఫుట్బాల్ సంఘం కర్నూలు జిల్లా సెక్రెటరీ వై శ్రీనివాసులు మాట్లాడుతూ మొట్టమొదటగా ప్లేయర్ గా గుర్తింపు సమ్మర్ క్యాంపు ద్వారానే పరిచయము అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బికాం క్లబ్ సెక్రటరీ పాల్ విజయ్ కుమార్ హెచ్ ఎం సీనియర్ క్రీడాకారుడు వేణుగోపాల్ లక్ష్య కోచ్ బ్రహ్మకుమార్ బికాం ఫుట్బాల్ క్లబ్ కోచింగ్ విజయ్ హర్ష ఫుట్బాల్ సంఘం సభ్యులు మహేష్ మరియు శ్రీధర్ మూర్తులు పాల్గొన్నారు.

## రాయితీ పై జిలుగ విత్తనాలు కొరకు దరఖాస్తు చేసుకోండి

మండల వ్యవసాయ అధికారి సుచరిత వెల్లడి



పెద్దకడుబూరు జూన్ 2 (యువతరం న్యూస్ ప్రతినిధి) : 2026 సంవత్సరంనకు ఖరీఫ్ సీజన్ లో సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై జిలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి సుచరిత మంగళవారం విలేకరులకు తెలిపారు. అలాగే 10 కిలోల జిలుగు విత్తనాల పూర్తి ధర రూ.1,600/- ప్రభుత్వ రాయితీ రూ. 800/- రైతులు చెల్లించవలసిన మొత్తం రూ.800/- జిలుగు విత్తనాలు అవసరమైన రైతులు వెంటనే మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామ రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవలెను. నమోదు కొరకు అవసరమైన జిరాక్స్ పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ జిలుగు విత్తనాలు అవసరమైన రైతులు తమ గ్రామంలోని రైతు సేవా సిబ్బంది వద్ద నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## రాయితీ విత్తన కాయలకు పేర్లు నమోదు చేసుకోండి



పామిడి, జూన్ 2 యువతరం న్యూస్ : మండలంలోని రైతులు ఖరీఫ్లో వేరుశనగ పంటను సాగుచే సేందుకు అవసరమైన 40శాతం రాయితీ విత్తనకాయలు కోసం రైతు సేవా కేంద్రా లలో పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి విజయ్కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలానికి కే6 రకం 1000 క్వింటాళ్లు, టీసీజీఎస్-1694 రకం 200 క్వింటాళ్లు కేటాయించారన్నారు. ఒకరాకు 30 కిలోల బస్తాలు రెండు, ఎకరా పైగా భూమి ఉంటే మూడు బస్తాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతు ఒక్కొక్క బస్తాకు రూ.1836లు చెల్లించాలన్నారు. అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతో వ్యవసాయ సిబ్బందిని సం ప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# చెరువుల్లోకి నీటి ప్రవాహం పెంపే లక్ష్యంగా కాలువలు శుభ్రపరిచే పనులు వేగవంతం చేయండి







జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

కర్నూలు ప్రతినిధి జూన్ 02 యువతరం న్యూస్: చెరువుల్లోకి నీటి ప్రవాహం పెంపే లక్ష్యంగా కాలువలు శుభ్రపరిచే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జలధార జలహారతి కార్యక్రమం కింద కర్నూలు మండలం తొలిసాపురం గ్రామం చెరువుకు సంబంధించిన కాలువలో జేసీబీ తో చేపట్టిన పనులను, తొలిసాపురం గ్రామ చెరువులో ఉపాధి హామీ శ్రామికులతో చేయిస్తున్న పూడిక తీత పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువుల్లోకి వర్షపు నీరు సక్రమంగా చేరేలా కాలువల పూడికతీత పనులను వేగవంతంగా చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువు కట్టపై పెరిగిన పిచ్చి చెట్లు, కంపలను కూడా తొలగించి చెరువు కట్టను పూర్తిగా కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం చెరువులోకి నీటిని తీసుకువచ్చే వంకలో పూడికతీత పనులు చేపట్టారని, ఇప్పటివరకు సుమారు 360 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయని, మిగిలిన భాగాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 21 ఎంసీఎఫ్టీ (మిలియన్ క్యూబిక్ ఫీట్) సామర్థ్యం కలిగిన తొలిసాపురం చెరువులో వర్షపు నీరు పూర్తిస్థాయిలో నిల్వ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. చెరువు పనులు పూర్తయిన అనంతరం మరో ప్రధాన కాలువలో కూడా పూడికతీత, శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన పనుల ఫలితంగా వర్షాకాలంలో నీటి ప్రవాహం మెరుగుపడి చెరువులు నిండడంతో పాటు రైతులకు సాగునీటి లభ్యత పెరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.పూడికతీతతో భూగర్భ జలాల పెరుగుదలకు దోహదం. ఉపాధి శ్రామికులకు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, బాల్య వివాహాల నిర్మూలన, అక్షరాంధ్రపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి కలెక్టర్ చెరువును పరిశీలిస్తూ చెరువు పూడికతీత పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. చెరువులో ప్రస్తుతం చేపడుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలిస్తూ ప్రస్తుతం తొలగించిన లోతును మరింత పెంచి, పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా చెరువు నుంచి తొలగించిన మట్టిని ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెరువు గట్టు వెంట వరుసగా, క్రమబద్ధంగా నిల్వ చేయాలని కలెక్టర్ సూచించారు. చెరువు గట్టు బలోపేతానికి ఉపయోగపడే విధంగా పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెరువుల పూడికతీతతో భూగర్భ జలాల పెరుగుదలకు దోహదం పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఉపాధి హామీ శ్రామికులతో సమావేశమైన కలెక్టర్, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభానికి ముందుగా చేపట్టాల్సిన ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానంపై అవగాహన కల్పించారు. రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ వివరించారు. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆడ పిల్లలకు సరైన వయస్సులో పెళ్లి చేయాలని, బాల్యవివాహాలు చేయకూడదని కలెక్టర్ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అక్షరాంధ్ర" కార్యక్రమంపై కూడా కలెక్టర్ శ్రామికులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని, నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ఇక్కడున్న నిరక్షరాస్యులుగా ఖచ్చితంగా అక్షరాంధ్ర కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తొలిసాపురం గ్రామ రైతులను పొలం పిలుస్తోంది కార్యక్రమానికి పిలిపించి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ రియాజ్ అహ్మద్, కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ





పెద్దకడబూరు జూన్ 2 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో మంగళవారం రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలు ఎనిమిది వందల ఎనభై ఎనిమిది పాసు పుస్తకాలు మంజూరు కాగా 154 స్థానిక సచివాలయంలో తహశీల్దార్ వలిబాషా చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ భూ రికార్డుల నిర్వహణలో ఈ-పాసుపుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు. రైతులు తమ భూముల వివరాలను సక్రమంగా పరిశీలించుకుని, అవసరమైన సేవలను వినియోగించుకోవాలన్నారు. మిగతా వారికి కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. అలాగే ప్రభుత్వ సేవలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించండి

జడ్పీ సీఈఓ విజయలక్ష్మి

పామిడి, జూన్ 2 (యువతరం న్యూస్):పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పారిశుద్ధ్య కార్మికులు పనిచేయాలని జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జడ్పీ సీఈఓ) విజయలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం పామిడి పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఆమె, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.తప్పనిసరిగా ఇంటింటికీ..: పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ విధిగా ప్రతి ఇంటికీ వెళ్లి చెత్తను సేకరించాలి. చెత్తతోనే ఆదాయం: సేకరించిన చెత్తను శాస్త్రీయంగా రీసైక్లింగ్ లేదా కంపోస్టింగ్ చేయడం ద్వారా పంచాయతీకి అదనపు ఆదాయ వనరులను సృష్టించుకోవాలి.మెరుగైన వసతులు, అలాగే పంచాయతీల ఆదాయం పెరిగితే, అదే నిధులతో ప్రజలకు మరిన్ని మెరుగైన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించే అవకాశం ఉంటుంద ని అన్నారు "పరిశుభ్రత అనేది కేవలం బాధ్యత మాత్రమే



కాదు.. పంచాయతీల ఆర్థిక పురోభివృద్ధికి అదొక చక్కని మార్గం, అలాగే ఆదాయం పెరిగితే ప్రజలకు మరిన్ని సదుపాయాలు కల్పించవచ్చు అన్నారు,కార్యక్రమంలో, డిప్యూటీ ఎంపీడీఓ



రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి మునీంద్ర, జూనియర్ అసిస్టెంట్ రవి, మేస్త్రి సురేష్‌తో పాటు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు 90 రాయితీతో విత్తనాలు

ఎరువులు ఇవ్వాలి: సీపీఎం డిమాండ్



పామిడి, జూన్ 2 (యువతరం న్యూస్): ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం తక్షణమే 90 శాతం రాయితీతో విత్తనాలు, ఎరువులను పంపిణీ చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పామిడి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షర్మిళకు రైతుల సమస్యలపై ఒక వినతిపత్రాన్ని అందజేశారు. అప్పుల ఊబిలో అన్నదాత ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ,,, ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాలు (అతివృష్టి, అనావృష్టి) వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు సైతం దక్కక అన్నదాతలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఖరీఫ్ సాయం, ప్రభుత్వం అందించే 'అన్నదాత సుఖీభవ' పెట్టుబడి సాయం రూ. 20 వేలును మొత్తాన్ని విడతల వారీగా కాకుండా, ఖరీఫ్ ప్రారంభంలోనే ఒకే విడతగా రైతుల ఖాతాల్లో జమ చేయాలి.సబ్సిడీ పెంపు విత్తనాలు, ఎరువులపై సబ్సిడీని 90 శాతానికి పెంచి రైతులకు భారం తగ్గించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, ముత్యాలు, మండల కార్యదర్శి మల్లేష్, రైతు సంఘం మండల అధ్యక్షుడు కుమార్, అలాగే ముఖ్య నాయకులు బాబాఫకృద్దీన్, లాజర్, ఎర్రన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

## శివారు తాండలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నాగర్ కర్నూల్ ప్రతినిధి జూన్ 2 యువతరం న్యూస్ : నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం శివారు తాండ గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంతోష్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం పరస్పరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## జిలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన

ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి అమరవీరులకు ఘన నివాళి



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 2 (యువతరం న్యూస్): లింగాల మండలం జిలుగుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి జాతీయ జెండాను ఆవిష్కరించి ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం, అమరుల త్యాగాలు, రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ గేయాలు ఆలపించి రాష్ట్ర చరిత్రకు సంబంధించిన ప్రసంగాలు చేశారు. ఉపాధ్యాయులు తెలంగాణ ఉద్యమ విశిష్టతను వివరిస్తూ రాష్ట్ర సాధనలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లలిత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# చోడవరం పాక్స్‌లో రైతు కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ

**తక్కువ వడ్డీ రుణాలు, అధిక డిపాజిట్ వడ్డీలతో**
**రైతులకు సహకార సంఘం సేవలు**



అనకాపల్లి బ్యూరో ఇన్చార్జ్ నేమాలహరి జూన్ 2 యువతరం న్యూస్: చోడవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో అప్పులు తీసుకుని మరణించిన సభ్యుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ నగదు బట్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 24 మంది సభ్యుల కుటుంబాలకు రూ.3 లక్షల 55 వేల రూపాయలను ఇన్సూరెన్స్ కింద పంపిణీ చేసినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, చోడవరం పాక్స్ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు సంఘంలో సభ్యులుగా చేరి తక్కువ వడ్డీకి రుణాలు పొందాలని సూచించారు. కమర్షియల్ బ్యాంకులతో పోలిస్తే తక్కువ సమయంలోనే రుణాలు మంజూరు చేసి బట్వాడా చేస్తున్నామని తెలిపారు. సంఘం ద్వారా అప్పులు తీసుకుని మరణించిన రైతులకు జనరల్ డెత్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 59 సంవత్సరాల లోపు మరణించిన సభ్యులకు రూ.50 వేల రూపాయలు, 59 సంవత్సరాలు పైబడిన వారికి రూ.25 వేల రూపాయలు ఇన్సూరెన్స్ సాయం అందజేస్తున్నామని వెల్లడించారు. ఈ పథకం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, విశాఖపట్నం వారి సహకారంతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సంఘంలో సేవింగ్స్ డిపాజిట్ అకౌంట్లు నిర్వహించే సభ్యులకు సేవింగ్స్‌పై 5 శాతం వడ్డీ, డిపాజిట్లపై 8.5 శాతం వరకు వడ్డీ అందిస్తున్నామని, ఇతర బ్యాంకులతో పోలిస్తే మెరుగైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. సంఘ పరిధిలోని సభ్యులకు గృహ అవసరాల కోసం హౌసింగ్ లోన్లు, వ్యవసాయ అవసరాల కోసం ఎకరాకు రూ.5 లక్షల వరకు రుణాలు తక్కువ వడ్డీకి, తక్కువ సమయంలో మంజూరు చేయగలమని వివరించారు. రైతులు ఈ అవకాశాలను వినియోగించుకుని సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ గునూరు మూలినాయుడు, డైరెక్టర్లు దాడి నాగప్పారావు, సూర్యప్రకాశ్ రావు, సంఘ సీఈవో జి. సింహాచలం, పాలకవర్గ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రేపల్లె మున్సిపాలిటీలో ముమ్మరంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు









రేపల్లె, జూన్ 02, యువతరం న్యూస్: రేపల్లె మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చడం, వర్షాకాలంలో నీటి నిల్వలను నివారించడం లక్ష్యంగా చేపట్టిన ప్రతిష్టాత్మక 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం 13వ వార్డులో భారీ వర్షపు నీటి కాలువలు (స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్) మరియు డ్రైనేజీల పూడికతీత పనులను మున్సిపల్ అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రధాన కాలువలు, నివాస ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా డ్రైనేజీలలోని పూడికను తొలగించి ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు. పారిశుధ్య కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ స్వయంగా పాల్గొని సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. వారితో పాటు శానిటేషన్ సెక్రటరీలు సురేంద్ర కుమార్, పవన్ తదితరులు, పారిశుధ్య కార్మికులు ఉత్సాహంగా పాల్గొని పనులను వేగవంతంగా పూర్తి చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యలలో భాగంగానే ఈ ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మున్సిపాలిటీ చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ద్వారా రేపల్లె పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు కొనసాగిస్తోంది.

# కిషోరీ వికాసం-2026 - బాలికల సాధికారతే లక్ష్యం






కర్నూల్ ప్రతినిధి జూన్ 2 యువతరం న్యూస్:కర్నూలు అర్బన్ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో "కిషోరీ వికాసం - 2026" వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్నగర్ లోని నాలుగో సెక్టర్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సులో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని బాలికలకు పలు కీలక విషయాలపై అవగాహన కల్పించారు.

**కౌమార దశ గర్భధారణ - దుష్పరిణామాలు**

కార్యక్రమంలో భాగంగా "కౌమార దశలో గర్భధారణ - కారణాలు మరియు దుష్పరిణామాలు" అనే అంశంపై రూపొందించిన పోస్టర్లను అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిపిఓ శారద, కర్నూలు అర్బన్ సిడిపిఓ అనురాధ, మాట్లాడుతూ.. కిషోర బాల-బాలికల సాధికారత అనేది మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. చిన్న వయస్సులోనే (కౌమార దశలో) గర్భం దాల్చడం వల్ల ఎదురయ్యే శారీరక, మానసిక సమస్యలను, ఆరోగ్యపరమైన లోపాలను వివరించారు. బాలికల విద్య, వారి హక్కుల రక్షణ మరియు సరైన పోషకాహారం అందించడం ద్వారానే వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయగలమని స్పష్టం చేశారు. ఈ వేసవి శిక్షణా శిబిరాలను (01-05-2026 నుండి 09-06-2026 వరకు) బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రముఖుల భాగస్వామ్యం ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాజ్, డిసిపిఓ శారద, సిబ్బంది రంగమ్మ, ?వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది విజయలక్ష్మి ?కోనేరు సంస్థ సి.ఎస్.ఎమ్ రామాంజనేయులు వీరితో పాటు స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, కిషోర బాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5న వసతి గృహాలలో మొక్కలు నాటే కార్యక్రమం






**స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరాలి.**
**నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటుకు కృషి.**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**

కర్నూలు ప్రతినిధి జూన్ 02 యువతరం న్యూస్ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా జూన్ 5న మొక్కలు నాటడం , నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల అమలు , నెట్ జీరో హెల్తీ క్యాంపస్ సంబంధిత అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని గురుకుల విద్యాసంస్థలు , సంక్షేమ వసతి గృహాలలో మరియు విద్యా సంస్థలను పర్యావరణమునకు హిత కేంద్రాలుగా మార్చుడానికి కృషి చేయాలని తెలిపారు. నెట్ జీరో ఎనర్జీ లక్ష్యంతో నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు ద్వారా సొంతంగా విద్యుత్ తయారు చేసుకునే చర్యలు త్వరగా పూర్తి చేయాలని , పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచాలని సూచించారు. మియావాకి విధానంలో హైడెన్సిటీ మరియు అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్‌లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పావు ఎకరా (25 సెంట్లు) విస్తీర్ణంలో ఏడు లేయర్ల విధానంలో 750 ఔషధ మొక్కలు , 750 గుబురు పొదల మొక్కలు , 100 అతిపెద్ద మొక్కలు ,150 సాధారణ మొక్కలు ఈ విధంగా సుమారు 1625 మొక్కలను డి డబ్ల్యూ ఎం ఏ గుర్తించిన 13 విద్యా సంస్థలలో వివిధ పండ్ల రకాల మొక్కల తో కూడా జూన్ 5న నాటే చర్యలు తీసుకోవాలని పిడి నరసింహారెడ్డిని ఆదేశించారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో వారి అవసరాలకు అనుగుణంగా ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 నాటికి మొక్కల ను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా సమగ్ర కార్యాచరణ ఉండాలని తెలిపారు. నెట్ జీరో కార్యక్రమాల్లో భాగంగా బయో వేస్ట్, లిక్విడ్ వేస్ట్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ,గ్రీన్ వాటర్ నిర్వహణలో భాగంగా సోక్ పిట్లు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు,గ్రే వాటర్ పిట్ లు , కిచెన్ వేస్ట్ పిట్లల ఏర్పాటు వారి సంఖ్య మరియు ఉత్పత్తి,వాడుక మేరకు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ పనులకు సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని , వారికి అవసరమైన ఫ్యాన్లు , లైట్లు , టాయిలెట్లు చక్కగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని , దోమలు ఈగలు రాకుండా మెష్ లు ఏర్పాటు చేయాలని , మంచి త్రాగునీరు మరియు వాడుకోవటానికి నీరు ఎల్లప్పుడూ సమృద్ధిగా ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ విధంగా ఏర్పాటు చేయడం వలన పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్లో మంచి స్థానంలో ఉంటామని విద్యార్థులు చక్కగా చదివి దేశానికి ఉపయోగపడతారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వచ్చే ఐ.వీ.ఆర్.ఎస్. ఫోన్ కాల్ లకు ఏ విధంగా నంబరును నొక్కాలో తెలిపి మంచి పేరు తెచ్చే విధంగా చూసుకోవాలని తెలిపారు.వసతి గృహాల్లో మంచి త్రాగునీరు , లాయలెట్స్ వ్యవస్థ బాగా ఉండాలని విద్యార్థులు వచ్చే లోపు మిగిలిన అన్ని పనులు పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ మనోహర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇతర వసతి గృహాల , పాఠశాలలకు కావలసిన సౌకర్యాల విషయంలో డిపిఓ భాస్కర్ కల్పించుకొని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వసతి గృహాల్లో చాలా కాలంగా ఒకే చోట పని చేస్తున్న సిబ్బందిని కలెక్టర్ అనుమతి తీసుకుని మార్చాలని బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూనను ఆదేశించారు. వసతి గృహాల్లో త్రాగునీటి శాంపుల్ లను ఎప్పటికప్పుడు పరీక్షలు జరుపుకోవాలని , వంట చేసే సిబ్బంది , సెక్యూరిటీ వారు విద్యార్థులతో మంచి వ్యవహార శైలితో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశానికి డ్వామా పీడీ నర్సింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక , బీసీ వెల్ఫేర్ ప్రసూన , ట్రైబల్ వెల్ఫేర్ సురేష్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , అడిషనల్ కమిషనర్ కృష్ణ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ రఘు , డిపిఓ భాస్కర్ , నేడ్ క్యాప్ డి.ఓ. వీరేంద్ర , ఏపీఆర్జేసీ కోఆర్డినేటర్, నెట్ జీరో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు గంగాధర్ మరియు పద్మావతి , సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన**
**మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్**



నాగర్ కర్నూల్ ప్రతినిధి జూన్ 2 యువతరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని లింగాల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయ రంగంలో విశేష అభివృద్ధి చోటుచేసుకుందని, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో మరింత పురోగతి సాధించాలని సూచించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, కార్యాలయ సిబ్బంది, రైతులు, పత్రికా ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా శిక్షణ శిబిరంలో పాల్గొన్న లింగాల మండల అధ్యక్షుడు గువ్వని నవీన్



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 2 యువతరం న్యూస్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్--2026లో భాగంగా మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ శిబిరంలో లింగాల మండల బీజేపీ అధ్యక్షుడు గువ్వని నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు గువ్వని నవీన్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల బాధ్యతలు, ప్రజా సేవలో పార్టీ పాత్ర వంటి అంశాలపై నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొన్నారు. గువ్వని నవీన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి వాసికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



రేపల్లె, జూన్ 02, యువతరం న్యూస్: రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో రేపల్లె నియోజకవర్గంలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన నాదెండ్ల కళ్యాణ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేశారు. ఈ మేరకు మంజూరైన రూ.2,02,274 విలువైన చెక్కును మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ భాదితునికి అందజేశారు. ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వం తరఫున సహాయం అందేలా మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. లబ్ధిదారుడు నాదెండ్ల కళ్యాణ్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సహాయానికి ముఖ్యమంత్రి మరియు మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు బాధితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ దినోత్సవం




ములుగు ప్రతినిధి జూన్ 2 యువతరం న్యూస్' : ములుగు జిల్లా వాజేడు మండలం విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు








మంత్రాలయం ప్రతినిధి జూన్ 2 యువతరం న్యూస్:మంత్రాలయం లో తెలుగు దేశం పార్టీ నాయకులు పి.తిక్కారెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంత్రాలయంలో పన్నాగా వెంకటేషప్ప స్వామి ఆధ్వర్యంలో బాణసంచ బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో పన్నాగా వెంకటేష్ స్వామి, వ్యాసరాజా స్వామి, అమర్నాథ్ రెడ్డి, హండే హనుమంతు, హోట్టెప్ప చిన్న సుంకప్ప, హోట్టెప్ప నరసింహ, సున్నం రామక్రిష్ణ సున్నం రఘు, చిన్న భీమా ఏబు, మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తిక్కారెడ్డి కోసం ఎంథకైన పోరాడుతున్నామని తిక్కారెడ్డి వర్గీయులు తెలిపారు.

# మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి




(డోన్ ప్రతినిధి జూన్ 2 యువతరం న్యూస్) : విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,ఈ సందర్భంగా ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు పరిధిలో గల నూతనంగా నిర్మించిన విత్తన శుద్ధి మరియు నిల్వ యూనిట్ల (గోదాములు) ప్రారంభోత్సవ విషయంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో చర్చించడం జరిగింది.

# బ్లాక్ ఫ్రైడే సేల్స్.. హోటళ్ల బుకింగ్‌పై భారీ తగ్గింపు!



ఈ బుకింగ్స్‌లో నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రీపెయిడ్ చెల్లింపులు, ఆఫర్‌ల పట్ల జాగ్రత్త వహించండి. బ్లాక్అవుట్ తేదీలు చాలా ఉంటాయని గుర్తించుకోండి. ప్రారంభ రేట్లు తరచుగా వారం మధ్యలో లేదా ఆఫ్‌సీజన్ ప్రయాణానికి వర్తిస్తాయని తెలుసుకోండి. పొదుపు.. బ్లాక్ ఫ్రైడే సేల్ సమయంలో హోటళ్లపై డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. ఇది హోటల్ గదులు, విమానాలు, ప్యాకేజీల కోసం బుకింగ్ చేసుకోవడానికి మంచి సమయం. ముఖ్యంగా రాడిసన్ హోటల్స్ వంటి బ్రాండ్‌లు, ఎక్స్‌పీడియా వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఆఫర్లను అందిస్తున్నాయి. ఈ ఆఫర్లు త్వరగా ముగిసిపోతాయి. అందుకే త్వరగా బుక్ చేసుకోవడం మంచిది. ఈ బ్లాక్ ఫ్రైడే అమ్మకాలు తరచుగా నవంబర్ ప్రారంభంలో ప్రారంభమవుతాయి. డిసెంబర్ మధ్యకాలం వరకు ఉంటాయి. ఇది ప్రయాణికులు తమ 2026 ప్రణాళికల గురించి ఆలోచించడానికి సమయం ఇస్తుంది. రాబోయే వారాల్లో దుకాణదారులు హిల్టన్ వంటి ప్రధాన బ్రాండ్ల నుండి మ్యూజియం నుంచి హోటల్స్ వరకు అనేక రకాల హోటల్స్ అందుబాటులో ఉంటాయి. మారియట్ బోన్‌వోయ్ సేల్ దాని యాప్ ద్వారా బుక్ చేసుకునే ప్రయాణికులకు అత్యధిక డిస్కౌంట్‌లను అందిస్తుంది. ఈ బుకింగ్‌పై 25% తగ్గింపును అందిస్తుంది. వసతిపై 40% వరకు తగ్గింపును కూడా అందిస్తోంది. అంటు మీరు ఎక్కడైన ట్రావెల్ చేసినప్పుడు హోటల్ గదులను తక్కువ ధరల్లోనే బుక్ చేసుకోవచ్చు. ట్రావెల్ ఏజెన్సీ నెట్‌వర్క్ ఎన్వాయ్జ సగం తగ్గింపుతో ట్రిప్‌లను అందిస్తుందని న్యూస్ సర్వీస్ నివేదించింది. అయితే ఈ బుకింగ్స్‌లో నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రీపెయిడ్ చెల్లింపులు, ఆఫర్‌ల పట్ల జాగ్రత్త వహించండి. బ్లాక్అవుట్ తేదీలు చాలా ఉంటాయని గుర్తించుకోండి. ప్రారంభ రేట్లు తరచుగా వారం మధ్యలో లేదా ఆఫ్‌సీజన్ ప్రయాణానికి వర్తిస్తాయని తెలుసుకోండి. పొదుపు, సౌకర్యవంతమైన ప్రయాణికులకు ఈ సంవత్సరం డీల్స్ చాలా విలువైనది, డిస్కౌంట్ లగ్జరీ వెకేషన్లు, సాహసయాత్ర క్రూయిజ్‌ల నుండి రాత్రికి 100 కంటే తక్కువ ధర ఉన్న హోటళ్ల వరకు అందుబాటులో ఉంటాయి. కంపెనీలు 2026 సంవత్సరాన్ని ఆకర్షణీయమైన బ్లాక్ ఫ్రైడే ప్రోత్సాహకాలతో ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. పెనిన్సులా హోటల్స్ తన 12 లగ్జరీ ప్రాపర్టీలలో గ్లోబల్ సేల్‌ను నిర్వహించడం ఇదే మొదటి సంవత్సరం. నవంబర్ 27 నుండి డిసెంబర్ 3 వరకు బుక్ చేసుకునే అతిథులకు డిసెంబర్ 1 నుండి మార్చి 31 వరకు బసపై 20% తగ్గింపు లభిస్తుంది. పెనిన్సులా హాంకాంగ్‌లో ప్రీసేల్ రేట్లు దాదాపు 590 నుండి ప్రారంభమవుతాయి.

# నోటి ఆరోగ్యం కోసం ఆయిల్ ఫుల్ బెస్ట్ చిట్కా.. 21 రోజుల పాటు చేయడం వలన కలిగే ఫలితాలు ఏమిటంటే..



శారీరక ఆరోగ్యంగా ఉండాలంటే నోటి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. దంతాల సమస్యలు కొన్ని సార్లు ఇబ్బంది కలిగిస్తాయి. అపుడు చాలా మంది మార్కెట్లో లభించే రకరకాల రసాయన ఉత్పత్తులను ఉపయోగిస్తారు. అయితే ఇలాంటి రసాయన ఉత్పత్తులకు బదులుగా వంటింటి చిట్కా అయిన ఆయిల్ పుల్లింగ్ బెస్ట్ అని నిపుణులు చెబుతున్నారు. 21 రోజుల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చో నిపుణుల చెప్పిన విషయాలను గురించి తెలుసుకుందాం.శరీరంతో పాటు, నోటి ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం. పసుపు దంతాలు, దుర్వాసన, దంతాల నుంచి రక్తం కారడం వంటి సమస్యలు ఇబ్బందిని కలిగిస్తాయి. ఈ సమస్యలు ఆత్మవిశ్వాసాన్ని కూడా తగ్గిస్తాయి. దీని కోసం ప్రజలు అనేక పద్ధతులను అవలంబిస్తారు. వాటిలో ఒకటి ఆయిల్ పుల్లింగ్. ఇది మొత్తం నోటిని ఒకేసారి శుభ్రం చేసుకునే టెక్నిక్. నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది. ముఖ్యంగా ఆయిల్ పుల్లింగ్ చాలా సులభం. దీని కోసం కొబ్బరి నూనె , నువ్వుల నూనెను ఉపయోగించమని సిఫార్సు చేయబడింది. కొబ్బరి నూనెలో లారిక్ ఆమ్లం ఉంటుంది. దీనిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ ఏజెంట్లు ఉన్నాయి. అయితే 21 రోజుల పాటు రోజూ ఆయిల్ పుల్లింగ్ చేయడం వలన ఏమి జరుగుతుంది? నిపుణుల చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? ఎండోడాంటిస్ట్, డెంటల్ సర్జన్ అనిల్ కోహ్లీ ఈ విషయంపై మాట్లాడుతూ.. ఆయిల్ పుల్లింగ్ అనేది మన దేశంలో ఉపయోగించే పురాతన ఆయుర్వేద పద్ధతి.


# ఈ ఏడాది జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుదలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టండి



**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**

కర్నూలు ప్రతినిధి జూన్ 02 యువతరం న్యూస్ : ఈ ఏడాది జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుదలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మత్స్య శాఖ డిడి ని ఆదేశించారు. మంగళవారం సుంకేసుల డ్యాం వద్ద చేపల విత్తనోత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మత్స్యశాఖ చేపల విత్తనోత్పత్తి (సీడ్ ప్రొడక్షన్) కేంద్రాన్ని పరిశీలిస్తూ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి సామర్థ్యం, చేపల పెంపకానికి సంబంధించిన ఏర్పాట్ల గురించి మత్స్య శాఖ డిడి ని అడిగి తెలుసుకున్నారు. చేపల విత్తనోత్పత్తి (సీడ్ ప్రొడక్షన్) కేంద్రంలో చేపల విత్తనోత్పత్తి లక్ష్యాలు, ప్రస్తుత పరిస్థితులు, చేపల పెంపక చెరువులు, హ్యాచింగ్ పూల్స్, ఆర్‌సీసీ ట్యాంకుల పనితీరు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది చేపల విత్తనోత్పత్తి లక్ష్యాలను గణనీయంగా పెంచిన నేపథ్యంలో లక్ష్య సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మత్స్యశాఖ డిడి ని ఆదేశించారు. కేంద్ర పరిధిలోని చెరువులలో పేరుకుపోయిన పూడిక తొలగింపు (డీసిల్టింగ్), పొదలు, కలుపు మొక్కల తొలగింపు (జంగిల్ క్లియరెన్స్) పనులను చేపట్టాల్సిన అవసరాన్ని మత్స్య శాఖ డిడి కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళగా, సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసిసమర్పించాలని కలెక్టర్ మత్స్య శాఖ డిడి ని ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మత్స్య శాఖ డిడి రంగనాథ్ బాబు, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ యూనివర్సిటీ వార్షిక స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్స్ తో మెరిసిన పీజీ, యూజీ వైద్యులు




కర్నూలు ప్రతినిధి జూన్ 02 యువతరం న్యూస్: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ 29, 30వ వార్షిక స్నాతకోత్సవంలో కర్నూల్ మెడికల్ కాలేజీకి చెందిన పీజీ,యూజీ వైద్యులు గోల్డ్ మెడల్స్ తో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం జరిగింది. ఈ వార్షికోత్సవాలు మంగళవారం నాడు విజయవాడ నందలి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ మరియు యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ స్నాతకోత్సవంలో డా. జూకూరి సంజీవ్ కుమార్ రాష్ట్రస్థాయిలో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ ఇన్ న్యూరో సర్జరీ కి గాను ప్రొఫెసర్ ఎంఆర్సి నాయుడు గోల్డ్ మెడల్ అవార్డు, డాక్టర్ సాయి శంకర్ వినోద్ కు డిఎం కార్డియాలజీలో డా.శేషగిరిరావు మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు, డాక్టర్ బిలాల్ మొహిద్దిన్ షేక్ కు గ్యాస్ట్రోఎంటరాలజీలో పి గోపాలకృష్ణ గోల్డ్ మెడల్ అవార్డు, డా. నజ్మా కు బెస్ట్ ఉమెన్స్ స్టూడెంట్, హైయెస్ట్ మార్క్స్ ఇన్ ఎం ఎస్ ఈ ఎన్ టి కు గాను డాక్టర్ వెంకట చంద్ర చార్యులు మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు,డా.తిలక్ మెమోరియల్ గోల్డ్ మెడల్, ఏవో సి అవార్డ్,ఈ ఎఫ్ డేస్మాండ్ అవార్డు, డా సాయి హరికృష్ణకు ఎండి జనరల్ మెడిసిన్ లో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ గాను శ్రీపాద లక్ష్మీనారాయణ మూర్తి మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు, డాక్టర్ బి పురుషోత్తం రావ్ గోల్డ్ మెడ అవార్డు, అదేవిధంగా యూజీ విభాగంలో కర్నూలు మెడికల్ కాలేజీకి చెందిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరి చరణ్ కుమార్తె డాక్టర్ పెరిగెల నమ్రత బెస్ట్ స్టేట్ అవుట్ గోయింగ్ ఉమెన్ స్టూడెంట్ (ఫస్ట్ ఇయర్ నుంచి ఫైనలియర్ ) గాను డాక్టర్ పాలెపు సావిత్రి మెమోరియల్ అవార్డు, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ ఫైనల్ ఎంబిబిఎస్ స్టేట్ వైడ్ కు గాను డాక్టర్ కేఎన్ రావు గోల్డ్ మెడల్ అవార్డు, మెడిసిన్ సబ్జెక్టులో ఫైనల్ ఎంబిబిఎస్ లో స్టేట్ ఫస్ట్ సాధించినందుకు డాక్టర్ టి. సాంబమూర్తి గోల్డ్ మెడల్ అవార్డు, ఫైనల్ ఎంబిబిఎస్ లో బెస్ట్ ఔట్గోయింగ్ స్టూడెంట్ సాధించినందుకు డాక్టర్ కావూరి హైమావతి చలపతిరావు అవార్డు, యుజీ లో మెడిసిన్ సబ్జెక్టులో స్టేట్ వైడ్ అత్యధిక మార్కులు సాధించినందుకు డాక్టర్ శ్రీనివాసన్ మెమోరియల్ గోల్డ్ మెడల్ అవార్డు, అదేవిధంగా అప్తాలమాలజీ ప్రొఫెసర్ కేఎల్ఎం రాజకుమార్తే డా. కంచి జయశ్రీ వైష్ణవి వర్మకు ఇఎన్ టి సబ్జెక్ట్ లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించినందుకు డాక్టర్ పిఎన్ రావు డాక్టర్ సత్యమూర్తి అవార్డులను అందుకోవడం జరిగింది. డాక్టర్ నమ్రత ప్రస్తుతం ఎయిమ్స్ న్యూఢిల్లీలో ఎండి పీడియాట్రిక్స్ చదువుతున్నది. పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ కావాలన్నది తన కోరిక అని తెలిపారు. యూనివర్సిటీ స్నాతకవసరంలో ఉత్తమ కనపర్చి మంచి అవార్డులు సాధించిన విద్యార్థులకు అడిషనల్ డీఎంఈ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అభినందనలు తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి

**ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, కౌలు రైతు సంఘం డిమాండ్....**



బుక్కరాయసముద్రం జూన్ 02 యువతరం న్యూస్ :-పుట్లూరు మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అరటి పంటతో పాటు వివిధ ఉద్యాన, వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించే విషయంలో నిర్లక్ష్యం వీడి చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. అదేవిధంగా ఈరోజు పుట్లూరు మండలంలోని సాలవేముల గ్రామంలో పంట నష్టపోయినటువంటి రైతు భాస్కర్ రెడ్డి తోటను పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా పుట్లూరు మండలంతో పాటు జిల్లాలోని అనేక మండలాల్లో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల అరటి, మామిడి, బొప్పాయి తదితర ఉద్యాన మరియు వాణిజ్య పంటలు భారీగా నష్టపోయాయని తెలిపారు. పంట నష్టంపై రైతులు అధికారులకు సమాచారం అందించినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో రైతాంగ సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే పంట నష్టం అంచనా వేసి, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను విస్మరించడం తగదని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్. గోపాలకృష్ణ, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, మండల గౌరవాధ్యక్షుడు బుసగాని చిన్ని కృష్ణుడు యాదవ్, రైతు సంఘం మండల నాయకులు, కమిటీ సభ్యులు మరియు రైతులు భాస్కర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, రామ్ శివారెడ్డి రామాంజనేయులు రంగస్వామి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థలను నెట్ జీరో అండ్ హెల్తీ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలి

**పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధితోనే స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధ్యం**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




నంద్యాల ప్రతినిధి జూన్ 02 యువతరం న్యూస్:ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, హాస్టళ్లను రాబోయే రెండేళ్లలో “నెట్ జీరో అండ్ హెల్తీ క్యాంపస్‌లు “గా అభివృద్ధి చేసి పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యత, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతా భావం పెంపొందించడం ద్వారా స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు. మంగళవారం జిల్లా హెచ్ఆర్‌డీ కేంద్రంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల మేరకు పర్యావరణ పరిరక్షణ, హరితావరణ విస్తరణ, సూక్ష్మ వాతావరణ మెరుగుదల, కార్బన్ తగ్గింపు లక్ష్యాలతో అల్ట్రా హై డెన్సిటీ (యూహెచ్‌డీ) ప్లాంటేషన్ - అనంత అరణ్య మోడల్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) మరియు వీబీ-గ్రామ్ జి ద్వారా జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ వివరించారు. మొక్కలు నాటడం అంటే కేవలం హరిత కార్యక్రమం కాదని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పచ్చదనం పెరగడం ద్వారా గాలి నాణ్యత మెరుగుపడి ప్రజారోగ్యానికి మేలు జరగడమే కాకుండా, ఉత్పాదకత పెరిగి ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. మొక్కల పెంపకం వల్ల నేల సారవంతం పెరగడం, భూగర్భ జలాల నిల్వలు మెరుగుపడడం, పర్యావరణ సమతుల్యత నెలకొనడం, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అనుబంధం పెరగడం వంటి అనేక ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. “వేస్ట్ టు వెల్త్” భావనను ప్రతి విద్యాసంస్థలో ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. సర్క్యులర్ ఎకానమీ ద్వారా వ్యర్థాలను సంపదగా మార్చే విధానాలపై అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ సృష్టిలో ఏదీ వ్యర్థం కాదని, ప్రతి వనరును పునర్వినియోగం చేస్తూ గరిష్ట ప్రయోజనం పొందడమే సుస్థిర అభివృద్ధి లక్ష్యమని వివరించారు. జిల్లాలో మట్టి సారవంతం



పెంపు కోసం బయోచార్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. వ్యవసాయ వ్యర్థాలు, కొబ్బరి బోండాలు వంటి పదార్థాలతో తయారుచేసే బయోచార్ నేలలో కార్బన్ శాతాన్ని, గుల్లదనాన్ని పెంచి దిగుబడులు మెరుగుపరుస్తుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు సరికొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో పాటు అధిక ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలు, ఆధునిక సాంకేతిక వ్యవసాయ విధానాల వైపు రైతులు అడుగులు వేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, ఖర్జూరం, మెకాడమియా నట్స్, చామంతి వంటి అధిక విలువ కలిగిన పంటల సాగుతో రైతులు విశేష లాభాలు పొందుతున్నారని తెలిపారు. జిల్లా స్థూల ఆర్థికోత్పత్తి (జీడీపీ) పెరుగుదలలో హార్టికల్చర్, పశుసంవర్ధక రంగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న నంద్యాల జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా మరింత ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ఆధునిక వ్యవసాయం, సహజ వనరుల సమర్థ వినియోగం ద్వారా జిల్లా అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జీలకర్ర నీళ్లు తాగితే అధిక బరువు సమస్యకు చెక్ పెట్టేయొచ్చని తెలుసా?




భారత్‌లో ప్రస్తుతం ప్రతి నలుగురిలో ఒకరు అధిక బరువు బారిన పడుతున్నారు. డేటా ప్రకారం, భవిష్యత్తులో 27 కోట్ల మంది భారతీయులు ఊబకాయం బారిన పడే అవకాశం ఉంది. జంక్ ఫుడ్, ఒత్తిడి, కదలిక లేని జీవితం, స్క్రీన్ టైమ్ పెరగడం.. ఇవే ప్రధాన .. భారత్‌లో ప్రస్తుతం ప్రతి నలుగురిలో ఒకరు అధిక బరువు బారిన పడుతున్నారు. %ఔనూ% డేటా ప్రకారం, భవిష్యత్తులో 27 కోట్ల మంది భారతీయులు ఊబకాయం బారిన పడే అవకాశం ఉంది. జంక్ ఫుడ్, ఒత్తిడి, కదలిక లేని జీవితం, స్క్రీన్ టైమ్ పెరగడం.. ఇవే ప్రధాన కారణాలు. దీంతో డయాబెటిస్, గుండె జబ్బులు, ఒత్తిడి, జాయింట్ పెయిన్స్ వంటివి 30 ఏళ్లలోపే వస్తున్నాయి. అధిక బరువు సమస్యను తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. బరువు నియంత్రణలో జీలకర్ర వాటర్? పాత్ర ఎలా ఉంటుందో తెలుసుకుందాం.. జీలకర్ర నీళ్లను రోజూ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది మెటబాలిజాన్ని యాక్టివేట్ చేస్తూ, వెయిట్ లాస్ జర్నీని సపోర్ట్ చేస్తుంది. జీలకర్ర వాటర్ హెల్తీ డైట్, ఎక్సర్‌సైజ్‌తో కలిపినప్పుడే ఎఫెక్టివ్?గా పనిచేస్తుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్స్ కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేస్తాయి, బ్లడ్ షుగర్‌ను స్థిరంగా ఉంచుతాయి, డైజెస్టషన్‌ను ఇంప్రూవ్ చేస్తాయి. ఫలితంగా, మెటబాలిక్ హెల్త్ మెరుగుపడి, క్యాలరీ బర్నింగ్ పెరుగుతుంది. లో-క్యాలరీ మీల్స్‌లో ఫ్లేవర్ యాడ్ చేసి, కడుపు నిండిన ఫీల్ రావడానికి సహాయపడుతుంది.

**ఎలా చేయాలి..**

1-2 టీస్పూన్ల హోల్ జీలకర్రను 1-2 కప్స్ (250-500 మి.లీ.) నీళ్లు పోసి రూమ్ టెంపరేచర్ వాటర్‌లో 8-10 గంటలు నానబెట్టాలి. ఉదయాన్నే 5-10 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడగట్టాలి. ఈ జీలకర్ర నీళ్లను గోరువెచ్చగా ఉండగా తాగితే మంచి ఫలితం ఉంటుంది. రెండు చుక్కల నిమ్మరసం జోడించుకుంటే మరింత ప్రయోజనకరంగా ఉంది. పరగడపునే రోజుకు 1-2 గ్లాసుల జీలకర్ర నీళ్లు తాగితే మెటబాలిజం మెరుగవుతుంది. జీలకర్ర వాటర్ అధిక బరువు తగ్గించుకోవడానికి మ్యాజిక్ డ్రింక్ కాదు, కానీ శాస్త్రీయంగా దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని నిరూపితమైంది. దీనిలోని థైమోక్వినోన్, యాంటీఆక్సిడెంట్స్ జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి, మెటబాలిజాన్ని బూస్ట్ చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపున ఒక గ్లాసు వెచ్చని జీలకర్ర వాటర్ తాగితే రోజంతా క్యాలరీ బర్నింగ్ రేటు పెరుగుతుంది. భోజనానికి 20-30 నిమిషాల ముందు తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది, ఎక్కువ తినే అలవాటు తగ్గుతుంది. ఇది బ్లడ్ షుగర్‌ను స్థిరంగా ఉంచి, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గిస్తుంది. రోజుకు 1-2 గ్లాసుల జీలకర్ర నీళ్లు, ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు రోజూ 30 నిమిషాల వ్యాయామం చేస్తే మంచి ఫలితాలు కచ్చితంగా కనిపిస్తాయి. మీరూ ఓసారి ట్రై చేసి చూడండి!

# బెల్లం, చక్కెర.. ఈ రెండింటిలో ఏది పిల్లలకు మంచిదో తెలుసా?




శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలి? ఏది మంచిది? అనే విషయంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది ఇవ్వాలి అనే విషయంలో పలు సందేహాలు లేవనెత్తుతుంటారు.. తాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలి? ఏది మంచిది? అనే విషయంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది ఇవ్వాలి అనే విషయంలో పలు సందేహాలు లేవనెత్తుతుంటారు. మరికొందరు తల్లిదండ్రులు ఈ విషయంలో సరైన అవాగాహన లేకపోవడం వల్ల పిల్లలకు అధిక చక్కెర కలిగిన ఆహారాలు ఇస్తుంటారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. కాబట్టి చిన్న పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది మంచిది? ఎన్ని సంవత్సరాల తర్వాత పిల్లలు తీపి ఆహారాలు తినడానికి అనుమతించాలి. దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బెల్లం, చక్కెర వంటి తీపి పదార్థాలు ఇవ్వకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత, అంటే రెండు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలకు బెల్లం ఇవ్వవచ్చు. కానీ దాని పరిమాణం చాలా తక్కువగా ఉండాలి. చక్కెరతో పోలిస్తే బెల్లం పిల్లలకు ఇవ్వడం ఆరోగ్యానికి మంచిదే. కానీ దానిని తక్కువ పరిమాణంలో మాత్రమే ఇవ్వాలి. బెల్లంలో ఇనుము, మెగ్నీషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన అన్నారు.

**బెల్లం తినడం వల్ల కలిగే ప్రభావాలు ఇవే..**


బెల్లం రుచికి చాలా తియ్యగా ఉంటుంది. ఇది పిల్లలకు అకస్మాత్తుగా శక్తిని ఇస్తుంది. కానీ తరువాత వారు అలసిపోయినట్లు, నీరసంగా మారుతారు. బెల్లం చక్కెర మాదిరిగానే అధిక తీపి కలిగిన పదార్థం. కాబట్టి పిల్లలు పళ్ళు తోముకోకుండా బెల్లం తినకూడదు. అలాగే బెల్లంతో తయారు చేసిన స్వీట్లను కూడా వారికి ఇవ్వకూడదు. ఇది వారి దంతాలపై ప్రభావం చూపుతుంది. దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. బెల్లం ఎక్కువగా తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది గ్యాస్, మలబద్ధకం, కడుపు నొప్పికి కూడా కారణమవుతుంది. పిల్లలు ఎక్కువగా బెల్లం తీసుకుంటే, అది కాలక్రమేణా వారి ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది. వారికి డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

# రోజూ 2 పచ్చి వెల్లుల్లి తింటే.. నూరేళ్ల ఆయుష్షు మీ సొంతం!



వెల్లుల్లి లేకుండా ఏ వంటకం కూడా పూర్తి కాదు. ఆహారంలో వెల్లుల్లిని జోడించడం వల్ల వంటకాలకు ప్రత్యేక రుచి వస్తుంది. వెల్లుల్లి తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆహారంలో వెల్లుల్లి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. ముఖ్యంగా పచ్చి వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల.. వెల్లుల్లి లేకుండా ఏ వంటకం కూడా పూర్తి కాదు. ఆహారంలో వెల్లుల్లిని జోడించడం వల్ల వంటకాలకు ప్రత్యేక రుచి వస్తుంది. వెల్లుల్లి తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆహారంలో వెల్లుల్లి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. ముఖ్యంగా పచ్చి వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇది శరీరంపై చికిత్సా ప్రభావాలను కూడా అందిస్తుంది. వెల్లుల్లిని ఎల్లప్పుడూ వంటకాల్లో ఉపయోగించడమేకాదు.. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెల్లుల్లిని పచ్చిగా కూడా తినవచ్చు ప్రతిరోజూ ఉదయం పూట ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల గొప్ప డయాబెటిస్ రోగులకు మేలు జరుగుతుంది. ఒంట్లో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనితో పాటు పచ్చి వెల్లుల్లి తినడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మీరు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే ప్రతిరోజూ పచ్చి వెల్లుల్లి రెబ్బలు రెండు తినడం మంచిది.

# మెడ చుట్టూ నలుపును సులువుగా వదిలించే ఇంటిటిప్స్ ఇవిగో..!



కొంతమంది మెడపై నల్ల మచ్చలను వదిలించుకోవడానికి ఖరీదైన చికిత్సలు, ఉత్పత్తులను ఆశ్రయిస్తారు. కానీ మెడ చుట్టూ ఉన్న నల్ల మచ్చలను వదిలించుకోవడానికి వీటిలో ఏవీ అవసరం లేదు. నిజానికి కొంతమందికి ముఖం తెల్లగా ఉన్నప్పటికీ మెడ భాగం మాత్రం నల్లగా ఉంటుంది.. చాలా మంది ముఖం మీద చూపినంత శ్రద్ధ మెడ సంరక్షణపై చూపరు. కొంతమంది ఈ నల్ల మచ్చలను వదిలించుకోవడానికి ఖరీదైన చికిత్సలు, ఉత్పత్తులను ఆశ్రయిస్తారు. కానీ మెడ చుట్టూ ఉన్న ఈ నల్ల మచ్చలను వదిలించుకోవడానికి వీటిలో ఏవీ అవసరం లేదు. నిజానికి కొంతమందికి ముఖం తెల్లగా ఉన్నప్పటికీ మెడ భాగం మాత్రం నల్లగా ఉంటుంది. సూర్యరశ్మికి గురికావడం, హార్మోన్ల మార్పులు, మృత చర్మ కణాలు పేరుకుపోవడం దీనికి ప్రధాన కారణాలు. ఈ ఇంటి నివారణల సహాయంతో ఈ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చు.

**మెడ చుట్టూ ఉన్న నల్లటి మచ్చలను తొలగించడంలో ఉపయోగపడే ఇంటి చిట్కాలు**

**నిమ్మకాయ, పసుపు పేస్ట్**

నిమ్మకాయలో బ్లీచింగ్, ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్లు ఉంటాయి. ఇవి నల్ల మచ్చలను తొలగించడంలో, చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడతాయి. పసుపులో మెలనిన్ ఉత్పత్తిని నిరోధించే, చర్మం కాంతివంతంగా ఉండేలా చేసే లక్షణాలు ఉన్నాయి. కాబట్టి పసుపులో కొన్ని చుక్కల నిమ్మకాయ రసాన్ని కలిపి పేస్ట్ లా చేసుకోవాలి. మెడ చుట్టూ ఉన్న నల్ల మచ్చలపై అప్లై చేసి కొన్ని నిమిషాలు అలాగే ఉంచాలి. అది ఆరిన తర్వాత దానిని సున్నితంగా రుద్ది గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది.

**కాఫీ, టమోటా పేస్ట్**

కాఫీ, టమోటా పేస్ట్ మెడ మీద అప్లై చేయడం నల్ల మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. కాఫీలో చనిపోయిన చర్మ కణాలను తొలగించే ఎక్స్‌ఫోలియేటింగ్ లక్షణాలు ఉన్నాయి. దానిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, కెఫిన్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. టమోటాలలో లైకోపీన్ ఉంటుంది. ఇది మెలనిన్ వర్ణద్రవ్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి కాఫీ పౌడర్‌ను టమోటా రసంతో కలిపి పేస్ట్ లా చేసి మెడపై అప్లై చేసి 15 నిమిషాల తర్వాత నీటితో శుభ్రం చేసుకుంటే ఫలితం ఉంటుంది.

**శనగ పిండి, పెరుగు పేస్ట్**

శనగ పిండి నల్ల మచ్చలను తగ్గించడంలో, చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చర్మంలోని అన్ని మలినాలను శుభ్రపరుస్తుంది. చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా చేస్తుంది. ఒక గిన్నెలో 2 టీస్పూన్ల శనగ పిండిని తీసుకొని పెరుగుతో కలపాలి. మెడపై అప్లై చేసి 15 నిమిషాలు అలాగే ఉంచాలి. అది ఆరిన తర్వాత దానిని స్క్రబ్ చేసి నీటితో శుభ్రం చేసుకోవాలి.

**బేకింగ్ సోడాతో రోజ్ వాటర్**

మెడపై ఉన్న నల్లటి మచ్చలను తొలగించడంలో బేకింగ్ సోడా చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. బేకింగ్ సోడా మురికిని తొలగిస్తుంది. చర్మానికి మెరుపును ఇస్తుంది. బేకింగ్ సోడాను రోజ్ వాటర్‌తో కలిపి పేస్ట్ లా చేసుకుని మెడపై బాగా అప్లై చేసి 7-8 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకుంటే సరి.

# జలుబు తీవ్రత పెరిగే కొద్దీ RSV సంక్రమించే ప్రమాదం పెరుగుతుందా?



శీతాకాలం ప్రారంభమైంది. తక్కువ ఉష్ణోగ్రతలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సీజన్‌లో శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ కేసులు వేగంగా పెరుగుతాయి. అంటే ఏమిటి? శీతాకాలంలో కేసులు ఎందుకు పెరుగుతాయి? ఢిల్లీలోని లోని పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు భదాని ఈ వైరస్ గురించి వివరంగా వివరించారు. శీతాకాలం ప్రారంభమైంది. తక్కువ ఉష్ణోగ్రతలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సీజన్‌లో శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ కేసులు వేగంగా పెరుగుతాయి. అంటే ఏమిటి? శీతాకాలంలో కేసులు ఎందుకు పెరుగుతాయి? ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, మేము ఢిల్లీలోని లోని పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు భదాని ఈ వైరస్ గురించి వివరంగా వివరించారు. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ఊపిరితిత్తులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని డాక్టర్ హిమాన్షు వివరించారు. ఇది చాలా సాధారణం. చాలా మంది పిల్లలు రెండు సంవత్సరాల వయస్సులోనే ఇన్ఫెక్షన్ బారిన పడతారు. ఇది పెద్దలకు కూడా సోకుతుంది. అయితే పిల్లలలో కేసులు ఎక్కువగా కనిపిస్తాయి. కొంతమందిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. వీరిలో 12 నెలలు, అంతకంటే తక్కువ వయస్సు ఉన్న శిశువులు, ముఖ్యంగా వివిధ వ్యాధులతో సతమతమయ్యే శిశువులు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్నవారు ఉన్నారు. ఏడాది పొడవునా %=వాం% కేసులు కనిపిస్తాయి. కానీ శీతాకాలంలో అవి కొద్దిగా పెరుగుతాయని డాక్టర్ హిమాన్షు వివరించారు . ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు, %=వాం% ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో గాలిలో తేమ తక్కువగా ఉంటుంది, దీని వలన వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుంది. విటమిన్-డి లోపం కూడా ఈ సీజన్‌లో వైరస్ ప్రమాదాన్ని పెంచుతుంది. కి చెందిన చాలా కేసులు పిల్లలలో సంభవిస్తాయని, వైరస్ కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుందని, గరిష్టంగా రెండు వారాలు పడుతుందని డాక్టర్ హిమాన్షు వివరిస్తున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, దాని లక్షణాలు తీవ్రంగా ఉండవచ్చు. నిరంతర దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం లేదా గురక వస్తే, మీరు వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. ఈ సందర్భంలో నిర్లక్ష్యం సహించకూడదని డాక్టర్ హిమాన్షు సూచిస్తున్నారు.

**ప్రారంభ లక్షణాలు ఏమిటి?**

**చలిగా ఉండటం..**
**తీవ్రమైన ఒళ్లు నొప్పులు..**
**గొంతు నొప్పి**
**ముక్కు కారటం**
**తేలికపాటి జ్వరం**
**వేగంగా శ్వాస తీసుకోవడం**
**ముక్కులు మూసుకుపోవడం**
**నిరంతర ముక్కు కారడం..**


**ఎలా నివారించాలి?**

**చల్లని గాలి నుండి పిల్లలను రక్షించండి**
**తరచుగా చేతులు కడుక్కోండి**
**రద్దీగా ఉండే ప్రదేశాలకు పిల్లలను తీసుకెళ్లకుండా ఉండండి.**

# ముల్తానీ మట్టి ఫేస్ ప్యాక్ ఎప్పుడైనా ట్రై చేశారా? చందమామ లాంటి అందం మీ వెంటే..









ముల్తానీ మట్టిని చాలా మంది అమ్మాయిలు ముఖానికి రాసుకుంటారు. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది అదనపు నూనె, మురికి, మృత కణాలను తొలగిస్తుంది. ఇది చర్మం, జుట్టును శుభ్రంగా, మెరిసేలా చేస్తుంది..

ముల్తానీ మట్టి చర్మం నుంచి సెబమ్‌ను గ్రహిస్తుంది. ముఖంపై జిడ్డును తగ్గిస్తుంది. దీనివల్ల చర్మం తాజాగా, మ్యాట్‌గా కనిపిస్తుంది. ముల్తానీ మట్టిని ఉపయోగించడం వల్ల ఇతర ఖరీదైన ఉత్పత్తుల అవసరం తొలగిపోతుంది.

**1 / 5**

ముల్తానీ మట్టి బ్లాక్ హెడ్స్ ను కూడా తగ్గిస్తుంది. దీని సహజ బంకమట్టి చర్మం రంధ్రాల నుంచి మురికి, నూనె, బ్యాక్టీరియాను బయటకు పంపిస్తుంది. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ను తగ్గిస్తుంది.

**2 / 5**

ముల్తానీ మట్టి మృతకణాలను తొలగిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. ఎండ వల్ల చర్మం నల్లబడటాన్ని తగ్గిస్తుంది.

**3 / 5**

ముల్తానీ మట్టి టాన్ తొలగించడానికి, వడదెబ్బ నుంచి ఉపశమనం కలిగించడానికి ఉపయోగపడుతుంది. ఇది చర్మంపై ఉన్న పెద్ద రంధ్రాలను బిగించడానికి సహాయపడుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా కనిపిస్తుంది. దీని శీతలీకరణ లక్షణాలు వేసవిలో చర్మాన్ని చల్లబరుస్తాయి. ఎరుపును తగ్గిస్తాయి.

**4 / 5**

ముల్తానీ మట్టి చర్మ అసమానతలను తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన చర్మ ఆకృతిని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, పెరుగు, తేనె లేదా పాలు వంటి వాటితో కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయవచ్చు.

# టాలీవుడ్‌లోనూ జస్టిస్ హేమ కమిటీ ప్రకంపనలు

## సీఎం రేవంత్‌కు మంచు విష్ణు ప్రత్యేక విజ్ఞప్తి






జస్టిస్ హేమ కమిటీ నివేదిక సినిమా ఇండస్ట్రీలో ప్రకంపనలు రేపుతోంది. ముఖ్యంగా అద్భుతమై కళాత్మకమైన సినిమాలు తీస్తారన్న మలయాళ సినిమా ఇండస్ట్రీ ఈ నివేదికతో భారీ కుదుపునకు లోనైంది. సినిమా ఇండస్ట్రీలో తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపులు, హింస గురించి ఒక్కొక్కరూ ధైర్యంగా బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. దీంతో ఇతర ఇండస్ట్రీల్లోనూ జస్టిస్ హేమ కమిటీ తరహా విచారణ జరగాలని నటీమణులు కోరుతున్నారు. టాలీవుడ్ లోనూ ఇలాంటి కమిటీని ఏర్పాటు చేయాలని సమంతతో పాటు పలువురు నాయికలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మా అధ్యక్షులు మంచు విష్ణు తెలంగాణ ప్రభుత్వానికి ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో పనిచేస్తున్న మహిళల భద్రత, రక్షణను మరింత మెరుగుపరచడం కోసం వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఒక ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు మంచు విష్ణు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా ఒక పోస్ట్ పెట్టారు.'మా' అధ్యక్షుడిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీశాఖ మంత్రులకు నాదొక ప్రత్యేక విజ్ఞప్తి. తెలుగు చిత్ర పరిశ్రమలోని మహిళలకు రక్షణ, భద్రత మరింత మెరుగుపడేలా వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఓ కమిషన్ ఏర్పాటు చేయండి. కెమెరా ముందు వెనుక ప్రతి ఒక్కరికీ భద్రతతో కూడిన పరిస్థితులు ఉండాలన్న దానికి మేం చాలా ప్రాధాన్యం ఇస్తున్నాం. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి 'మా' ఎప్పుడూ కట్టుబడి ఉంది. మహిళ భద్రత, సాధికారితకు ప్రతిరూపంలా నిలిపేందుకు తెలుగు సినిమా ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరి నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానిస్తున్నాం' అని ఎక్స్ లో రాసుకొచ్చారు మంచు విష్ణు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ గా మారింది. మరి టాలీవుడ్ ఇండస్ట్రీలోని మహిళల భద్రతపై మంచు విష్ణు చేసిన విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## ముందు నువ్వు జాగ్రత్త చంద్రబాబు బాబాయ్!



చంద్రబాబు బాబాయ్.. ఏంటి నువ్వు? ఎప్పుడూ జనాల గురించి ఆలోచించడమే గానీ, నీ ఆరోగ్యం గురించి పట్టించుకోవా? ఐదు రోజుల నుంచి వరద నీళ్ళలోనే, జనం మధ్యలోనే...ఇంటికి కూడా వెళ్ళకుండా తిరుగుతున్నావ్. నీ ఆలోచన ఎప్పుడూ జనం క్షేమం గురించే వుంటుందిలే గానీ, కాస్త నీ గురించి కూడా కాస్త పట్టించుకోవయ్యా బాబూ! ఏంటీ, నువ్వేమన్నా బాలాకుమారుడివి అనుకుంటున్నావా? నీకు అర్థమవుతోందో లేదోగానీ, నువ్వు డైమండ్ జూబిలీకి వచ్చేశావు బాబాయ్!గతంలో కూడా ఇలాగే పనిచేశాను.. ఇప్పుడు కూడా ఇలాగే చేస్తానంటే ఎలాగయ్యా? అప్పట్లో అంటే నీ వయసు 57.. ఇప్పుడేమో 75. నీ వయసునైనా గౌరవించి కాస్త ఈ రకమైన హార్డ్ వర్క్ తగ్గించు బాబాయ్!నువ్విప్పుడు చిన్న పిల్లాడితో సమానం. నిన్ననో, మొన్నో ఓ వీడియోలో చూశా.. నువ్వేంటీ? నీ వయసేంటీ?పాతిక కిలోల బస్తాని లేపి అవతల పెట్టేశావు. నీ వయసుకి ఇలాంటి పనులు చేయడం కరెక్టా చెప్పు? పాతిక కిలోల బస్తాని లేపాలంటే పాతికేళ్ళ వయసున్న కుర్రాళ్ళు కూడా వామ్మో అంటారు.. నువ్వేంటయ్యాబాబు..చిటుక్కుమని లేపేశావ్.. లటుక్కుమని పక్కన పెట్టేశావ్. అయినా ఇలాంటి పనులు చేయాల్సిన అవసరం నీకేంటి బాబాయ్? అసలు నీకు చెప్పడం మా వల్ల కాదు స్వామీ...ఈ వయసులో నిన్ను అపురూపంగా చూసుకోవాలి. జాగ్రత్తగా కాపాడుకోవాలి. నువ్వేమో సీతయ్యకి తాతయ్యలాగా తయారయ్యావ్. ఎవరి మాటా వినడు చంద్రయ్య అన్నట్టుగా ఇలాంటి హార్డ్ వర్క్ చేస్తున్నావ్.అవునుగానీ, ఈరోజు నువ్వు బుడమేరుకి గండి పడిన ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఫంటు ఎక్కావు. అప్పుడు లైఫ్ జాకెట్ వేసుకోవాలని తెలియదా? దానికితోడు కాలు స్లిప్పయితే వాగులో పడిపోయేలా వున్న ఆ రైల్వే ట్రాక్ పక్క నుంచి వెళ్ళడమేంటి? కరెక్ట్.గా అప్పుడే రైలు రావడమేంటి?సమయానికి చూసుకోకపోతే ఏమైపోయేది? యో.. చూసుకోబళ్ళా? నీ పక్క నుంచి రైలు దూసుకువెళ్తున్న వీడియో చూసి మాకు గుండెలు గుబగుబలాడాయి.ఫిలమెంటు రాలిపోయినంత పనైంది. రైలు పక్కన వున్న నువ్వు మాత్రం.. నాకిలాంటివి మామూలే అని సంతూర్ మామ్ లాగా ఎక్స్‌.ప్రెషన్ ఇచ్చి నిల్చున్నావ్. అంతేలే, అలిపిరిలో క్లైమోర్ మైన్స్ పేల్చినా చాలా లైట్‌గా తీసుకున్న మొండిఘటానివి నువ్వు.అయినా గండి పడిన చోట సిట్యుయేషన్ ఎలా వుందో అధికారులు చెబుతారు కదా... నువ్వెందుకు లింగులింగుమంటూ వెళ్ళావ్? నేను వెళ్ళాల్సిందే.. నేను చూడాల్సిందే అంటావ్..ఇలాంటప్పుడే నిన్ను చూస్తే కోపం వస్తుంది. ముందు నువ్వు సేఫ్‌గా వుండాలి. ఆ తర్వాతే మిగతా విషయాలు! ఇదిగో బాబాయ్..నువ్వు మర్యాదగా మేం చెప్పినట్టు వింటావా? లేక భువనమ్మకి చెప్పి నిన్ను కంట్రోల్ చేయించాలా? ఏదో మా పిచ్చిగానీ, నువ్వు ఆమె మాట కూడా వినేరకం కాదు. చూడు చంద్రబాబు బాబాయ్...నీ జీవితం నువ్వు ఎప్పుడో జీవించేశావ్.. ఇప్పుడు నువ్వు జీవిస్తున్నది నీ జీవితం కాదు.. మా జీవితం! నీ జీవితం ఇప్పుడు మా జీవితం కాబట్టి, నువ్వు నీ ఇష్టమొచ్చినట్టు వుంటానంటే మేం ఒప్పుకోం.మన రాష్ట్రం విభజనతో సగం నాశనం అయింది. ఆ దరిద్రుడు జగన్ మిగతా సగాన్ని కూడా నాశనం చేసి సర్వనాశనం చేసిపారేశాడు. ఇప్పుడు మన రాష్ట్రాన్ని కాపాడేది నువ్వు తప్ప మరెవరూ కాదు.. మాకు నువ్వు తప్ప మరో దిక్కు లేదు.అందువల్ల నువ్వు నీకోసం కాకపోయినా... మాకోసమైనా రిస్కులు చేయకయ్యా మహానుభావా! నువ్వు ఈ రాష్ట్రాన్ని దారిలో పెట్టాలి. ఆ నీచ, నికృష్టుడైన జగన్ బారి నుంచి మమ్మల్ని కాపాడాలి.అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా మార్చాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రం కావాలి.. ఇదంతా చేయడానికి... ఇదంతా చూడటానికి..నువ్వు నిండు నూరేళ్ళ చల్లగా వుండాలి. నీకు దణ్ణం పెడతాం నాయనా.. నీ వయసుకు మించిన సాహసాలు చేయకు.. మాకు టెన్షన్ తెప్పించకు.ఎందుకంటే, నువ్వు మాకు అపూర్వం.. నువ్వు మాకు అపురూపం.. అంతే!

# నిఘా నీడలో మంత్రులు.. ఢిల్లీలో నేతల కదలికలపైనా సర్వెలెన్స్!



- నేతలు, అధికారుల కదలికలపైనా కన్ను
- ప్రత్యేక విభాగంతో నిరంతర నిఘా
- తనపై ఎవరైనా ఫిర్యాదు చేసినట్టు తెలిస్తే.. ఆస్థాన మీడియాలో వ్యతిరేక కథనాలు

రాష్ట్రంలో ఇప్పుడంతా నిఘా రాజ్యం నడుస్తున్నది. మంత్రులు, కీలక నేతలపై నిరంతర నిఘా కొనసాగుతున్నట్టు సమాచారం. ముఖ్యంగా కొందరు మంత్రుల కదలికలను తెలుసుకునేందుకు పోలీసు శాఖలోని నిఘా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక దళాన్ని నియమించినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్నది. కీలక పోస్టుల్లో ఉన్న అధికారుల కదలికలనూ నిరంతరం గమనిస్తున్నారని తెలుస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో తమ ప్రభుత్వంలో మంత్రులపై, అధికారపార్టీ ఎమ్మెల్యేలపై నిఘానే ఉండదని, ఎల్లడలా స్వేచ్ఛ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యిందని పలువురు కాంగ్రెస్ నేతలు సన్నిహితుల వద్ద వాపోతున్నారు. గడిచిన రెండు నెలలుగా తెరపైకి వచ్చిన వివిధ అంశాల నేపథ్యంలో మంత్రులపై నిఘా మరింత పెరిగిందని చెప్తున్నారు. ఆ మంత్రులు హైదరాబాద్‌లోనో.. వారికి సంబంధించిన నియోజకవర్గంలోనో ఉన్నపుడే కాదు, వాళ్లు ఢిల్లీ వెళ్లినప్పుడు కూడా ఈ నిఘా కొనసాగుతున్నదని సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కొన్నిరోజులు ఎలాంటి నిఘా లేకుండా చూశారు. కానీ, తర్వాత క్రమంగా నిఘా పెరుగుతూ వచ్చింది. మొదట్లో ఒకరిద్దరు మంత్రులపైనే కొన్ని అంశాలను కేంద్రీకరించి నిఘా వర్గాల ద్వారా సమాచారం సేకరించేవారు. ఆ తర్వాత దాన్ని విస్తృతపరిచారు. ఒకరి నుంచి ఇప్పుడు సుమారు ఆరుగురు మంత్రులపై నిఘా గట్టిగానే పెట్టినట్టు తెల్సింది. మంత్రులే కాదు.. పాత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీకి సన్నిహితంగా ఉండే అధికారులపై కూడా సర్వేలైన్స్ కొనసాగుతున్నదని సమాచారం.

### 'ఫేస్ టైంలో మాట్లాడుకుందాం'

కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏమైనా మాట్లాడాలంటే 'ఐఫోన్ ఉందా' అని అడుగుతున్నారు. 'ఏం చెప్తామన్నా.. మాపైన కూడా నిఘా మొదలైంది. ఇదేం పద్ధతి?' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ఎవరితోనైనా మాట్లాడాలంటే ఐఫోన్‌లోని ఫేస్‌టైమ్ యాప్ ద్వారా మాట్లాడాల్సి వస్తున్నది. అది కూడా 'నిఘా' వర్గాలు తెలుసుకోవచ్చుగానీ, కొంతలో కొంత సేఫ్‌గా ఉంటదని వాడుతున్నం. ఏదో మాట్లాడింద్రని అంటున్నరు.. ఏం మాట్లాడినమో తెలుస్తలేదని అంటున్నరు. ఇదేదో మంచిగనే ఉన్నదని ఫేస్‌టైమ్‌లోనే మాట్లాడుకుంటున్నం' అని వారు చెప్తున్నారు. సిగ్నల్, వాట్సాప్ యాప్‌లపైనా నిఘా పెట్టి మనం ఎవరెవరితో మాట్లాడుతున్నామో ఆరా తీస్తున్నారని వాపోతున్నారు. 'అన్నా.. మొన్న నువ్వు ఫలానా ఆయనతో ఇట్ల అన్నవంట.. అది అట్ల కాదు' అని ఒక నేతను ఉద్దేశించి ముఖ్యనేత ఒకరు వ్యాఖ్యానించినట్టు తెలిసింది. తాను మాట్లాడిన విషయం తనకు, ఎదుటివ్యక్తికి తప్ప మరొకరికి తెలియదని, అలాంటిది ఇట్లా అనడం దేనికి సంకేతమని ఆ నేత వాపోతున్నాడు. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న ఓ నిఘా అధికారి దృష్టికి కూడా తీసుకెళ్లగా.. ఆయన ఒక నవ్వు నవ్వి.. 'అది నా డ్యూటీయే కదన్నా. మీకు తెలియనది కాదుకదా' అని అన్నట్టు తెలిసింది.

### ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థ

రాష్ట్ర నిఘా అధికారులకు ఇప్పుడు ఢిల్లీలో చేతినిండా పని దొరికింది. పార్టీ అధిష్ఠానం వద్దకు ఎవరెవరు వెళ్తున్నారు.. ఎవరెవరు ఎవరిని కలుస్తున్నారనే దానిపై ఎక్కువ దృష్టిపెడుతున్నట్టు తెలిసింది. ఇటీవల ఒక కీలక మంత్రి ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఆయన అధిష్ఠానానికి నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా అధిష్ఠానం పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డిలకు సంబంధించిన నామినేటెడ్ పదవులను ఆపేసింది. ఈ విషయం నిఘా వర్గాల ద్వారా ముందే పసిగట్టిన ముఖ్యనేత హడావుడిగా ఢిల్లీకి వెళ్లి తన వాదన వినిపించే ప్రయత్నం చేశారు. అధిష్ఠానం తనకు ఇలాంటి విషయంలో సహకరించాలని, అయితేనే పార్టీని బలోపేతం చేయగలనని ఆయన చెప్పినట్టు తెలిసింది. ఢిల్లీ పెద్దల్లో కీలకమైన కేసీ వేణుగోపాల్‌ను కలిసి తన పరువుపోతున్నదని కూడా అన్నట్టు సమాచారం. అయితే, అధిష్ఠానం ఆ ముఖ్యనేతను పట్టించుకోలేదు.

### నేతలకు కౌంటర్‌గా కథనాలు

ఫలానా నాయకుడు.. ఫలానా అంశంపై పార్టీ అధిష్ఠానం వద్దకు వెళ్తున్నాడంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందగానే.. తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిపై మీడియా, సోషల్ మీడియాలో సదరు ముఖ్యనేత కథనాలను రాయిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంలో పార్టీ నేతలు ఆయనపై గుర్రుగా ఉన్నారు. కొంతమంది పార్టీ నేతలకు వ్యతిరేకంగా గతంలోనూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించిన చరిత్ర ఆ ముఖ్యనేతకు ఉన్నది. తనను కాదని ఎవరైనా ఢిల్లీ పెద్దలను కలిసేందుకు ప్రయత్నిస్తే.. రెండు కండ్ల సిద్ధాంతంతో పనిచేసే ఓ మీడియా సంస్థకు చెందిన పత్రిక, టీవీ చానల్‌లో ఆ మంత్రి లేదా ఆ నేతకు వ్యతిరేకంగా కథనాలు వచ్చేస్తాయి. సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలవుతుంది. విషయం ఆ మంత్రి లేదా ఆ నేతకు అర్థమయ్యేలా చేస్తారు. ఒకరిద్దరు కీలక మంత్రులు ఈ విషయాన్ని కూడా పార్టీ అధిష్ఠానం వద్దకు తీసుకెళ్లారని, తమపై వస్తున్న పత్రికల కథనాలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌పై వారు తమ నిరసన తెలిపారని

## ఎల్లుండి నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు 50 లక్షల సభ్యత్వాలు టార్గెట్





బీజేపీ జాతీయ నాయకత్వం సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో 50 లక్షల సభ్యత్వాలను టార్గెట్‌గా పెట్టుకుంది.సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఈ నెల 8వ తేదీన శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 2 నుంచే మెంబర్‌షిప్ డ్రైవ్‌ను చేపట్టాల్సి ఉండగా, రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర నాయకత్వం వాయిదా వేసింది. తొలిరోజు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ఆఫీసులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మెంబర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభిస్తారు. 9, 10 తేదీల్లో అన్ని జిల్లాకేంద్రాల్లో మొదలుపెట్టనున్నారు. ఈ నెల 11 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా మెంబర్‌షిప్ డ్రైవ్ కొనసాగనుంది. ప్రతి పోలింగ్ బూత్‌లో 200 మంది సభ్యత్వాలను లక్ష్యంగా బీజేపీ పెట్టుకుంది.ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే చేపట్టనుంది. ఈ నెల 25న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై రాష్ట్ర నాయకత్వం సమీక్ష నిర్వహించనుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించనుంది. క్రియాశీల సభ్యత్వంలో మొత్తం 50 వేల సభ్యత్వాలను చేపట్టాలని పార్టీ టార్గెట్‌గా పెట్టుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 15 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. సభ్యత్వ నమోదుకు మొత్తం 7 వేల శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పార్టీ వెల్లడించింది. సభ్యత్వ నమోదుపై పార్టీ రాష్ట్ర ఆఫీసులో రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, సహ ఇన్‌చార్జి చంద్రశేఖర్ తివారీ జిల్లా అధ్యక్షులు, మెంబర్‌షిప్ ప్రభారీలు, మెంబర్‌షిప్ స్టేట్ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్ అయినా వరద పరిస్థితిపై వరుసగా సమీక్షలు




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైరల్ జ్వరం, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. అస్వస్థతతో ఉన్నప్పటికీ ఆయన గురువారం ఉదయం తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమయ్యారు. వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్ కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ వైద్యుల సూచనలు తీసుకొంటున్నారు. పవన్ కల్యాణ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు సైతం వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు.ఈ చిన్నారిని గుర్తు పట్టారా? క్రేజీ హీరోయిన్ కమ్ కిక్ బాక్సంఅంతకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం భారీగా విరాళం ప్రకటించారు పవన్ కల్యాణ్. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు రూ. కోటి చొప్పున సీఎం వరద సహాయనిధికి విరాళం అందజేసిన పవన్ కల్యాణ్.. ఏపీలో వరద ప్రభావిత పంచాయతీలకు రూ. లక్ష చొప్పున ఇస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 400 పంచాయతీలకు లక్ష చొప్పున (మొత్తం రూ. 4 కోట్లు) తానే స్వయంగా విరాళం పంపిస్తానని మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. మొత్తమ్మీద రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం వ్యక్తిగతంగా 6 కోట్ల విరాళం అందజేశారు పవన్ కల్యాణ్.అస్వస్థతతోనే అధికారులతో

## ఏపీని ముంచెత్తిన వరదలు.. 33 మంది మృత్యువాత! ఎటు చూసినా కల్లోలమే




తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో హృదయవిదరక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా భారీ వర్షాలు వరదల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 33 మంది మృతి చెందారు. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 25 మంది మృతి చెందగా.. ఇద్దరు వరద నీటిలో గల్లంతయ్యారు. ఇక గుంటూరు జిల్లాలో 7 మంది మృతి చెందగా.. పల్నాడు జిల్లాలో ఒకరు మృత్యువాత పడ్డారు. లక్షల ఎకరాల్లో పంటలు వరద నీళ్లపాలైంది. రాష్ట్రంలో దాదాపు 1,69,370 ఎకరాల్లో పంట, 18,424 ఎకరాల్లో ఉద్యాన వన పంటలకు నష్టం వాటిల్లింది.రాష్ట్రంలో 2లక్షల34 వేల మంది రైతులు నష్టపోయారు. మరోవైపు ఫౌల్ట్రీ పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. రాష్ట్రంలో పలు చోట్లు దాదాపు 60 వేల కోళ్లు మృతి చెందాయి. 275 పశువులు వరద నీళ్ల ధాటికి మరణించాయి. వరదల వలన 22 సబ్ రైల్వే స్టేషన్‌ల దెబ్బతిన్నాయి. 3,973 కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయి. పలు జిల్లాల్లోని 78 చెరువులకు, కాలువలకు గండ్లు పడ్డాయి. వర్షం వరదల వలన 6,44,536 మంది నష్టపోయారు. 214 రిలీఫ్ క్యాంపుల్లో ప్రస్తుతం 45,369 మంది ఆశ్రయం పొందుతున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు 50 ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ టీంలు రంగంలోకి దిగాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం అందించేందుకు 6 హెలికాప్టర్లు పని చేస్తున్నాయి. 228 బోట్లను సిద్ధం చేశారు. 317 గజ ఈతగాళ్లను రంగంలో దింపారు. కృష్ణా నదికి లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినట్లు.. తాజా అప్‌డేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.మరో అల్పపీడనం.. ఆ ప్రాంతాల్లో భారీ వర్షాలుపశ్చిమ, వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉండడంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. రాగల 24 గంటల్లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అల్లూరి, పార్వతీపురం, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ ఎలెర్ట్‌ను జారీ చేసింది. తీరం వెంబడి 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేసింది.

## జగన్‌కు ప్రాణహాని నిజమే

### అందుకే ఆయనకు జెడ్ ప్లస్ భద్రత

### హైకోర్టుకు సెక్యూరిటీ రివ్యూ కమిటీ నివేదిక

మాజీ సీఎం, ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాణహాని ఉందని స్టేట్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ అంగీకరించింది.అందుకే జెడ్ ప్లస్ భద్రతను కొనసాగించాలని సిఫారసు చేసినట్టు తెలిపింది.2014 లో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎం పదవి నుంచి తప్పుకున్నాక ఆయనకు వై క్యాటగిరీ భద్రత ఉన్నదని హైకోర్టుకు వివరించింది. ఎమ్మెల్యేగా జగన్ 1o1 భద్రతకే అర్హులని ఎస్ఆర్సీ తేల్చింది. తన భద్రతను తగ్గించేశారని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందున్న తన భద్రతను కొనసాగించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనికి కౌంటర్ హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రాష్ట్రస్థాయి సెక్యూరిటీ రివ్యూ కమిటీని గతంలో ఆదేశించింది. ఈ మేరకు ఎస్ఆర్సీ తరపున ఐఎస్‌డబ్ల్యూ డీఐజీ, ఎస్పీఎస్ నచికేత్ విశ్వనాథ్ కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 13కు వాయిదా వేసింది.



# రష్మిక తో హను శిష్యుడు పెద్ద సాహసమే!

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నేడు పాన్ ఇండియానే షేక్ చేస్తోన్న నటి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో అమ్మడి క్రేజ్ ఆకాశాన్నంటుతుంది.

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నేడు పాన్ ఇండియానే షేక్ చేస్తోన్న నటి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో అమ్మడి క్రేజ్ ఆకాశాన్నంటుతుంది. ఇప్పుడిప్పుడే ఆ క్రేజ్ ను సోలోగా ఎన్ క్యాష్ చేసుకునే ప్రయత్నాలు మొదలు పెట్టింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతో సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని చూస్తోంది. ఇప్పటికే 'మైసా' అనే చిత్రం చేస్తోన్న సంగతి తెలిసిందే. రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. దశాబ్దం తర్వాత కెప్టెన్ కుర్చీ ఎక్కిన నయా విలన్! పోస్టర్ లో రష్మిక ఆహార్యం ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా రష్మిక కళ్లలో హావభావాలు కనికట్టు చేస్తున్నాయి. రష్మిక కళ్లతో నటించగల రేర్ నటి. ఈ రకమైన పెర్ఫార్మెన్స్ గతంలో జ్యోతిక ఇచ్చేది. మేల్ నటుల్లో సూర్య కు మళ్లీ ఆ ఇమేజ్ ఉంది. ఆ తర్వాత మళ్లీ రష్మికకే ఆఛాన్స్ దక్కింది. మైసా చిత్రాన్ని తెరకెక్కిస్తోంది దర్శకుడు హను రాఘవపూడి శిష్యుడు అని తెలిసింది. పలు సినిమాలకు హను వద్ద పనిచేసిన రవీంద్ర పుల్లె ఈ సినిమాతోనే దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. కన్నప్పలో ప్రభాస్ పెళ్లి టాపిక్.. థియేటర్స్ లో రచ్చ రచ్చ! రష్మిక ట్యాలెంట్ ని...పాన్ ఇండియా క్రేజ్ ని తెలివిగా ఆరంభంలోనే వినియోగించుకుంటున్నాడు. ఇప్పటి వరకూ 'మైసా'పై పాజిటివ్ ఇంప్రెషన్ ఉంది. సినిమాకు మంచి బజ్ క్రియేట్ అవుతుంది. అయితే రష్మికకు ఇదే తొలి లేడీ ఓరియేంటెడ్ చిత్రం. దీంతో తెరపై ఆమెని ఎలా ఆవిష్కరించబోతున్నాడు? అన్న టెన్షన్ రష్మిక అభిమానుల్లో ఉంది. రష్మికకు మేల్ అండ్ ఫీమేల్స్ లో భారీ ఫాలోయింగ్ ఉంది. తనకంటూ ప్రత్యేక మైన ఫ్యాన్ బేస్ ఉంది. రష్మిక కోసమే థియేటర్ కు వచ్చే ఆడియన్స్ ఉన్నారు. అంతటి క్రేజీ బ్యూటీతో లేడీ ఓరియేంటెడ్ అంటే? ప్రేక్షకుల్ని అంతే ఎంగేజ్ చేయాలి. ఇందులో ఎక్కడ తేడా జరిగినా విమర్శలు తప్పవు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కొత్త దర్శకుడు పని చేయాల్సి ఉంటుంది.

# ది ప్యారడైజ్.. అసలైన ఆట ఇప్పుడు మొదలైంది



టాలెంటెడ్ హీరో నాచురల్ స్టార్ నాని, 'దసరా'తో మాస్ మార్కెట్‌ను ఓ రేంజ్‌లో రీచ్ అయ్యాడు.

టాలెంటెడ్ హీరో నాచురల్ స్టార్ నాని, 'దసరా'తో మాస్ మార్కెట్‌ను ఓ రేంజ్‌లో రీచ్ అయ్యాడు. ఆ సినిమా విజయంతో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పేరు ఇండస్ట్రీలో మార్మోగిపోయింది. ఇప్పుడు ఈ క్రేజీ కాంబినేషన్ మళ్లీ 'ది ప్యారడైజ్' అంటూ తెరపైకి రాబోతోంది. పాన్ వరల్డ్ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే భారీ బజ్ సృష్టించింది. మొదట వచ్చిన గ్లింప్స్ అయితే ఇండస్ట్రీ మొత్తం షేక్ అయింది. అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమా చర్చనీయాంశమైంది. 'తమ్ముడు'తో రెండు గంటల యాక్టింగ్..! అన్ని భాషల ప్రేక్షకులలో ఆసక్తిని రేపిన ఈ సినిమా చిత్రీకరణ ఇప్పటికే మొదలైంది. జూన్ 21న చిన్న నాటి సన్నివేశాలతో స్టార్ట్ చేసిన టీమ్.. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన భారీ సెట్‌లో 40 రోజుల పాటు కీలక సీన్లు షూట్ చేయనున్నారు. తాజాగా హీరో నాని సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల సోషల్ మీడియాలో నాని లేటెస్ట్ గెటప్‌ను షేర్ చేస్తూ హైప్‌ను మరింత పెంచారు. ఈ గెటప్‌లో నాని మాస్, ఫ్యాక్షన్, రగిలే ఉనికిని ప్రతిబింబిస్తూ 'ధగద్' గెటప్‌లో అదరగొడుతున్నారు. ఈ లుక్ చూసిన అభిమానులు సోషల్ మీడియాలో ఫుల్ ఫీడ్ చేస్తుండగా, మేకర్స్ కాన్ఫిడెన్స్ కూడా అందులో కనిపిస్తోంది. 'దసరా' తర్వాత చాలా డెడికేషన్‌తో ఈ కథను రూపొందించిన శ్రీకాంత్.. ఇది తెలుగు సినిమాకు ఓ ట్రెండ్ సెట్టర్ గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. 42 ఏళ్ల వయసులో ప్రేమలో పడితే...! ఇక మ్యూజిక్ పరంగా రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ బాణీలు అందించనుండటంతో అంచనాలు మరో లెవెల్‌కు చేరాయి. ఇప్పటికే మ్యూజిక్ ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. టెక్నికల్ టీమ్‌లో కొంత మార్పులు జరిగినా, దర్శకుడి విజన్‌కు తగ్గట్లు సినిమాను గ్రాండ్‌గా రూపొందించేందుకు టీమ్ పూర్తిగా రెడీ అయింది. ఈ సినిమాకు సుధాకర్ చెరుకూరి భారీగా నిర్మాణం నిర్వహిస్తున్నారు. నాని కెరీర్‌లోనే ఇది హయ్యెస్ట్ బడ్జెట్ మూవీ కావడం విశేషం. కథా పరంగా, విజువల్ స్కేల్ పరంగా కూడా ఈ సినిమా ప్రత్యేకంగా నిలుస్తుందని సమాచారం. 'దసరా' సమయంలో వచ్చిన బాక్సాఫీస్ మేజిక్‌ను మళ్లీ ఈ సినిమాతో రిపీట్ చేయాలని టీమ్ లక్ష్యంగా పెట్టుకుంది.'ది ప్యారడైజ్' 2026 మార్చి 26న 8 భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఇప్పటిదాకా వచ్చిన అప్‌డేట్స్ చూస్తే ఈ సినిమా నానికి గోల్డెన్ హిట్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కన్నప్పలో ప్రభాస్ పెళ్లి టాపిక్.. థియేటర్స్ లో రచ్చ రచ్చ!



దీంతో వెంటనే కన్నప్ప.. పెళ్లి చేసుకుంటే తెలిసేది అంటూ డైలాగ్ చెబుతారు. దీంతో ఒక్కసారిగా థియేటర్స్ లో చప్పట్లు, విజిల్స్ పడుతున్నాయి.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పెళ్లి విషయం సినీ వర్గాల్లో ఎప్పుడూ హాట్ టాపిక్ గా ఉంటుందన్న విషయం తెలిసిందే. ప్రభాస్ ఓ ఇంటి వాడు అవ్వాలని ఎప్పటి నుంచో ఫ్యాన్స్, సినీ ప్రియులు కోరుకుంటున్నారు. గుడ్ న్యూస్ ఎప్పుడు చెబుతారా అని వెయిట్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ మాత్రం ఇప్పటికీ సూపర్ కాల్ గా వ్యవహరిస్తున్నారు. అయితే ఇప్పుడు కన్నప్ప మూవీలో కూడా ప్రభాస్ పెళ్లి టాపిక్ వచ్చింది. మంచు విష్ణు లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమా.. శుక్రవారం వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాలో ప్రభాస్ క్యామియో రోల్ పోషించారు. రుద్ర క్యారెక్టర్ లో సందడి చేశారు డార్లింగ్. %యాశ్రీంశీ =ఘుం% – 'తమ్ముడు'తో రెండు గంటల యాక్టింగ్..! తన యాక్టింగ్ అండ్ డైలాగ్స్ తో ఆకట్టుకున్నారు. విష్ణు– ప్రభాస్ మధ్య సీన్స్ అయితే సూపర్ అనే చెప్పాలి. అదే సమయంలో కన్నప్ప, రుద్ర క్యారెక్టర్స్ మధ్య పెళ్లి టాపిక్ వస్తుంది. ఓ సీన్‌లో కన్నప్ప (విష్ణు).. రుద్ర (ప్రభాస్)ను నీకు పెళ్లయిందా? అని అడుగుతారు. అప్పుడు రుద్ర.. నా పెళ్లి గురించి నీకెందుకులే అంటూ కౌంటర్ ఇస్తారు. దీంతో వెంటనే కన్నప్ప.. పెళ్లి చేసుకుంటే తెలిసేది అంటూ డైలాగ్ చెబుతారు. దీంతో ఒక్కసారిగా థియేటర్స్ లో చప్పట్లు, విజిల్స్ పడుతున్నాయి. ప్రభాస్ ఫ్యాన్స్ రచ్చ రచ్చ చేస్తున్నారు. ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. థియేటర్స్ దద్దరిల్లేలా గట్టిగా అరుస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియో.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే రీల్ లైఫ్ లోనే కాదు.. రియల్ లైఫ్ లో కూడా ప్రభాస్ బ్యాచిలర్ కదా అని ఫ్యాన్స్ నవ్వుకుంటున్నారు. ఏదేమైనా కన్నప్పలోని ప్రభాస్ రోల్ తో ఆయన అభిమానులు ఫుల్ సాటిస్ఫై అవుతున్నారు. క్యారెక్టరైజేషన్ అదిరిపోయిందని చెబుతున్నారు. తమ ఫేవరెట్ హీరోతో సినిమాలో చిన్న చిన్న మైనస్ పాయింట్స్ కూడా కవర్ అయ్యాయని చెబుతున్నారు. మరి మీరు కన్నప్పలో ప్రభాస్ పెళ్లి టాపిక్ సీన్ ను చూశారా?



# కన్నప్ప.. ట్రోలర్స్ కు విష్ణు స్ట్రాంగ్ ఆన్సర్!

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప.. ఇప్పుడు థియేటర్స్ లో సందడి చేస్తున్న విషయం తెలిసిందే.

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప.. ఇప్పుడు థియేటర్స్ లో సందడి చేస్తున్న విషయం తెలిసిందే. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. మంచి టాక్ తో దూసుకుపోతోంది. శుక్రవారం వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన కన్నప్ప.. సూపర్ రెస్పాన్స్ తో ఆడియన్స్ ను అలరిస్తోంది. సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా విష్ణు యాక్టింగ్ కోసం నెటిజన్లు, సినీ ప్రియులు తెగ డిస్కస్ చేసుకుంటున్నారు. తన నటనతో మంచు హీరో అదరగొట్టేశారని చెబుతున్నారు. ప్రేక్షకులను ఇట్టే కట్టిపడేశారని కామెంట్లు పెడుతున్నారు. సినిమా కోసం ఎంత కష్టపడ్డారో స్క్రీన్ పై క్లియర్ గా తెలుస్తోంది అంటున్నారు. కొన్ని సీన్స్ లో విష్ణు కంటతడి పెట్టేంచేశారని చెబుతున్నారు. 'తమ్ముడు'తో రెండు గంటల యాక్టింగ్..! సినిమా అంతా ఒకెత్తైతే.. క్లైమాక్స్ మరో స్థాయిలో ఉందని, అప్పుడు విష్ణు తన నట విశ్వరూపం చూపించారని కొనియాడుతున్నారు. క్లైమాక్స్‌లో ఎవరూ ఊహించని విధంగా విష్ణు యాక్ట్ చేశారని చెబుతున్నారు. స్క్రీన్ పై కనిపించే తీరు, భావోద్వేగాలు అందరినీ కదిలిస్తాయని అంటున్నారు. విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంటున్నారు విష్ణు. ఇండస్ట్రీ సెలబ్రిటీలు కూడా విష్ణును ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఆయన కెరీర్ లోనే ది బెస్ట్ మూవీ అని చెబుతున్నారు. నెవ్వర్ బిఫోర్ యాక్టింగ్ అంటున్నారు. బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా విష్ణు ఇమేజ్ ను కన్నప్ప మూవీ పెంచేసిందని చెబుతున్నారు. అంచనాలకు మించి మూవీ ఉందని కామెంట్లు పెడుతున్నారు. 42 ఏళ్ల వయసులో ప్రేమలో పడితే...! అయితే ఇదివరకు నటించిన పాత్రలపై విష్ణు ట్రోలింగ్ ను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు కన్నప్ప మూవీతో సీన్ మారిపోయిందని చెప్పాలి. తన యాక్టింగ్ తో ట్రోలర్స్ కు గట్టి సమాధానం ఇచ్చారు విష్ణు. తనపై వచ్చిన విమర్శలకు కన్నప్ప సినిమాలోని అద్భుతమైన నటనతో గట్టి సమాధానం ఇచ్చారని చెటప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. కాగా, కన్నప్ప జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన కన్నప్ప మూవీలో విష్ణు లీడ్ రోల్ పోషించారు. కథ, స్క్రీన్ ప్లే బాధ్యతలు నిర్వర్తించారు. సినిమా విషయంలో అన్నీ తానై ముందుకు నడిపించారు. షూటింగ్ నుంచి ప్రమోషన్స్ వరకు దగ్గరుండి చూసుకున్నారు. మూవీని ఓ రేంజ్ లో ప్రమోట్ చేసి సందడి చేశారు. ఇప్పుడు కన్నప్పతో మంచి హిట్ అందుకుని సత్తా చాటారు.

# స్క్విడ్ గేమ్ 3.. పబ్లిక్ టాక్ ఎలా ఉందంటే?




వెబ్ సిరీస్ స్క్విడ్ గేమ్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటికే రెండు సీజన్లు వచ్చి ఆడియన్స్ ను ఓ రేంజ్ లో ఆకట్టుకోగా.. ఇప్పుడు మూడో సీజన్ అందుబాటులోకి వచ్చేసింది. స్ట్రీమింగ్ కు ముందే ఆడియన్స్ లో సూపర్ బజ్ క్రియేట్ అయింది. మరి ఇప్పుడు స్క్విడ్ గేమ్ 3 ఎలాంటి? ఆడియన్స్ ఏమంటున్నారు? పబ్లిక్ టాక్ సంగతేంటి? ఆడియన్స్ రివ్యూస్ ప్రకారం, సీజన్ 2 ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే సీజన్ 3 కథ ప్రారంభం అవుతుంది. సిరీస్ చూస్తున్నంత సేపు ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ పెరుగూ పోతూ ఉంటోంది. కత్తులు– తాళాలు ఆట ఆద్యంతం ఉత్కంఠతో సాగుతుంది. స్కిప్పింగ్ గేమ్ మొదలయ్యాక అయితే సిరీస్ ఆద్యంతం థ్రిల్ పంచుతుంది. 42 ఏళ్ల వయసులో ప్రేమలో పడితే...! ఒక్కో సీన్ వేరే లెవెల్ అని నెటిజన్లు చెబుతున్నారు. కొన్ని సన్నివేశాలు ఎవరూ ఊహించరని అంటున్నారు. ఎమోషనల్ డ్రామాపై ఎక్కువ ఫోకస్ పెట్టారని తెలుస్తోంది. అప్పటికప్పుడే మారిపోయే మనుషుల మనస్తత్వాలను ప్రతిబింబించేలా సన్నివేశాలను డైరెక్టర్ హ్వాంగ్ డాగ్ హ్యూక్ తీర్చిదిద్దిన విధానం ఆద్యంతం అందిరనీ మెప్పిస్తుందని చెబుతున్నారు. సిరీస్ లో నటించిన వారంతా తమ పాత్రలకు న్యాయం చేశారని కామెంట్లు పెడుతున్నారు. ప్రతీ రోల్ కూడా ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. థ్రిల్లింగ్ అండ్ ఎంగేజింగ్ సిరీస్ అని చెబుతున్నారు. టెక్నికల్ పరంగా సిరీస్ సూపర్ అని, సినిమాటోగ్రఫీ, సెట్ డిజైన్స్ తో ప్రతి ఒక్క ప్రేక్షకుడిని మేకర్స్ మరో ప్రపంచంలోకి తీసుకెళ్లారని అంటున్నారు. ఒక పధకం ప్రకారం.. సన్ పవర్ఫుల్ థ్రిల్లర్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో పాటు చిన్నారుల గేమ్స్ సూపర్ అని చెబుతున్నారు. డైలాగ్స్ అన్నీ బాగున్నాయని, ముఖ్యంగా మేము గుర్రాలం కాదు.. మనుషులం అంటూ జీ హును చెప్పే డైలాగ్ హార్ట్ టచింగ్ అని అంటున్నారు. మొత్తం ఆరు ఎపిసోడ్స్ ఉండగా.. ఒక్కో ఎపిసోడ్ సుమారు 1 గంట పైనే ఉందని, కానీ బోర్ కొట్టలేదని రివ్యూ ఇస్తున్నారు. చివరగా గేమ్స్ లో ట్విస్టుల మీద ట్విస్టులు, లీడ్ రోల్స్ యాక్టింగ్ తో పాటు వాటి క్యారెక్టరైజేషన్, సినిమాటోగ్రఫీ, నేపథ్య సంగీతం, డైరెక్షన్ ప్లస్ పాయింట్స్ అని చెబుతున్నారు. అక్కడక్కడ నెమ్మదిగా సాగే సన్నివేశాలతో పాటు రన్ టైమ్ మైనస్ పాయింట్లుగా కామెంట్లు పెడుతున్నారు. కానీ ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ పెంచుతూనే సిరీస్ ఉంటుందని అంటున్నారు. మరి మీరు చూశారా?

**మరి ఇప్పుడు స్క్విడ్ గేమ్ 3 ఎలాంటి? ఆడియన్స్ ఏమంటున్నారు? పబ్లిక్ టాక్ సంగతేంటి?**

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.